11th YEAR ANNIVERSARY

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 07 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కావలి, నెల్లూరుజిల్లా మంగళవారం 18 నవంబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 07 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAVALI, NELLORE DIST, TUE 18 NOVEMBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form : ,SPSR Nellore, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa, Hyderabad, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur



## సౌదీ రోడ్డు ప్రమాదంలో

# 45 మంది మృతి




### మృతులంతా హైదరాబాదీలేనని హజ్ కమిటీ ప్రకటన



- సౌదీ అరేబియాలో ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది హైదరాబాదీలు మృతి
- మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన 18 మంది ఉన్నారని అధికారిక ప్రకటన
- ఉమ్రా యాత్ర ముగించుకుని మదీనా వెళ్తుండగా బస్సు, ట్యాంకర్ ఢీ
- మృతుల సంఖ్యను ధృవీకరించిన తెలంగాణ హజ్ కమిటీ
- హైదరాబాద్ విద్యానగర్‌కు చెందిన కుటుంబంలో తీరని శోకం

వివరాలు 2లో..

### సౌదీ బస్సు ప్రమాదంపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, జగన్ ప్రగాఢ సానుభూతి



- సౌదీ అరేబియాలో ఉమ్రా యాత్రికుల బస్సు ప్రమాదం
- మృతుల్లో అత్యధికులు తెలంగాణ వాసులుగా వెల్లడి
- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి
- మాజీ సీఎం జగన్, మంత్రి లోకేశ్, షర్మిల సంతాపం
- మృతదేహాలను రప్పించాలని కేంద్రానికి షర్మిల విజ్ఞప్తి

## ఈ నెల 19న 'అన్నదాత సుఖీభవ'- పీఎం కిసాన్ నిధుల జమ

- రైతుల ఖాతాల్లోకి రెండో విడతగా రూ.7 వేలు జమ
- కమలాపురంలో సీఎం చంద్రబాబు చేతులమీదుగా ప్రారంభం
- వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటన
- అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. ఈనెల 19న అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ నిధుల జమకు రంగం సిద్ధం అయ్యింది. ఈ మేరకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరకి అన్నదాత సుఖీభవ పథకం అమలయ్యేలా చర్యలు చేపట్టండి అని అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. రైతులు అర్హత వివరాలు ఆన్‌లైన్‌లో సులభతరంగా నమోదు చేసుకునే అవకాశం కల్పించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు.

'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ఈ నెల 19న రెండో విడత నిధులు జమ చేయనున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం టెక్కలి నియోజకవర్గంలోని నిమ్మాడ క్యాంప్ కార్యాలయం నుంచి రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి , డైరెక్టర్, 26 జిల్లాల

వివరాలు 2లో..

## 'ఐబొమ్మ'ను పూర్తిగా మూసివేశాం.. క్షమించండి

### ఐబొమ్మ వెబ్‌సైట్‌లో అధికారిక సందేశం




- ప్రముఖ పైరసీ వెబ్‌సైట్ ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి అరెస్ట్
- అతని చేతే వెబ్‌సైట్లను మూయించిన హైదరాబాద్ పోలీసులు
- దేశంలో సేవలు శాశ్వతంగా నిలిపివేస్తున్నట్లు వెబ్‌సైట్‌లో సందేశం
- భార్య ఇచ్చిన సమాచారంతో కూకట్‌పల్లిలో పట్టుబడ్డ నిందితుడు
- కరీబియన్ దీవుల నుంచి పైరసీ దందా నిర్వహణ

పెన్ పవర్ డెస్క్:తెలుగు సినీ పరిశ్రమకు కొంకరాని కొయ్యగా మారిన పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' తన సేవలను శాశ్వతంగా నిలిపివేసింది. ప్రస్తుతం ఈ వెబ్‌సైట్‌ను ఓపెన్ చేసే ప్రయత్నం చేయగా, "మీరు ఇటీవల మా గురించి విని ఉండవచ్చు లేదా

వివరాలు 2లో..

## షేక్ హసీనాకు మరణశిక్ష... ట్రైబ్యునల్ సంచలన తీర్పు

- షేక్ హసీనాపై మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడ్డారనే అభియోగాలు
- షేక్ హసీనాను దోషిగా తేల్చిన అంతర్జాతీయ క్రైమ్స్ ట్రైబ్యునల్
- మరణ శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చిన ట్రైబ్యునల్



పెన్ పవర్ డెస్క్:బంగ్లాదేశ్‌లో గత సంవత్సరం జరిగిన అల్లర్ల కేసులో దోషిగా తేలిన మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనాకు అంతర్జాతీయ క్రైమ్స్ ట్రైబ్యునల్ మరణశిక్ష విధిస్తూ సంచలన తీర్పును వెలువరించింది.

వివరాలు 2లో..



## సంచలన ఆదేశాలు

# ఇవ్వలేం

### ఢిల్లీ కాలుష్యంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

- తాత్కాలిక పరిష్కారాలతో కాలుష్యాన్ని అరికట్టలేమన్న సుప్రీంకోర్టు
- రాజధానిలో నిర్మాణాలపై నిషేధం విధించేందుకు నిరాకరణ
- పర్యావరణ ఆందోళనలు, అభివృద్ధి మధ్య సమతుల్యం ఉండాలని సూచన

పెన్ పవర్ డెస్క్:ఢిల్లీ, ఎన్‌సీఆర్ ప్రాంతంలో వాయు నాణ్యత సూచీ తరచూ 300 నుంచి 400 దాటుతున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తాత్కాలిక పరిష్కారాలతో కాలుష్యాన్ని అరికట్టలేమని పేర్కొంది.

## దొంగలు దొరికిపోతారనే భయంతోనే సతీష్ కుమార్‌ను అంతమొందించారు

- టీటీడీ పరకామణిలో రూ.100 కోట్ల చోరీ జరిగిందన్న మంత్రి పార్థసారథి
- ఫిర్యాది సతీష్ కుమార్‌ను హత్య చేశారని ఆరోపణ
- వివేకా హత్య తరహాలోనే దీన్ని ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నమని వ్యాఖ్యలు
- నెల రోజుల్లోనే ఛార్జ్‌షీట్, రాజీ కుదర్చడంపై తీవ్ర అనుమానాలు

వివరాలు 2లో..



## 'ఐబొమ్మ' రవి వద్ద 50 లక్షల మంది డేటా ఉంది..

# రూ. 20 కోట్లు సంపాదించాడు

- ఐబొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమ్మడి రవి అరెస్ట్
- పైరసీ ద్వారా రూ.20 కోట్లు సంపాదించినట్లు వెల్లడి
- పైరసీ ముసుగులో బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసినట్లు గుర్తింపు



పెన్ పవర్ డెస్క్:తెలుగు సినీ పరిశ్రమకు వేల కోట్ల నష్టం కలిగిస్తున్న ఐబొమ్మ పైరసీ వెబ్‌సైట్ కేసులో ప్రధాన సూత్రధారి ఇమ్మడి రవిని అరెస్ట్ చేసినట్లు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీపీ సజ్జనార్ వెల్లడించారు. ఈ కేసులో ఆయన విస్తుపోయే నిజాలను మీడియా ముందుంచారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో చిరంజీవి, నాగార్జున, దర్శకుడు రాజమౌళి, నిర్మాత దిల్ రాజు తదితరులు సీపీ సజ్జనార్‌తో భేటీ అయ్యారు. ఐబొమ్మ నిర్వాహకుడిని పట్టుకున్నందుకు

వివరాలు 2లో..

## బాలయ్య జోలికి వస్తే చర్మం ఒలిచేస్తా

### వైసీపీకి ఎమ్మెల్యే మాస్ వార్నింగ్

- హిందూపురంలో వైసీపీ కార్యాలయంపై టీడీపీ కార్యకర్తల దాడి
- బాలకృష్ణపై వైసీపీ నేతల వ్యాఖ్యలతో రాజుకున్న వివాదం
- కొందరు చిల్లర వెధవలు బాలయ్య గురించి మాట్లాడారన్న ఎమ్మెస్ రాజు



పెన్ పవర్ డెస్క్:వైసీపీకి శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. తన అభిమాన నటుడు, హిందూ పురం

వివరాలు 2లో..

### ఉగ్రవాదులకు మద్దతు కొనసాగిస్తే..

## తీవ్ర పరిణామాలు

### పాక్‌కు ద్వివేదీ హెచ్చరిక



- ఉగ్రవాద గ్రూపులకు మద్దతును కొనసాగించవద్దని హెచ్చరిక
- ఉగ్రవాదులను, వారికి మద్దతిచ్చేవారిని భారత్ ఒకే విధంగా పరిగణిస్తుందని స్పష్టీకరణ
- అడ్డంకులు సృష్టిస్తే దీటుగా స్పందిస్తామని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:పాకిస్థాన్‌కు భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వి వేది తీవ్ర హెచ్చరికలు చేశారు. ఉగ్రవాదులను, వా రి మద్దతుదారులను భారత్ ఒకే విధంగా పరిగణి

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# వైసీపీ చూస్తోంది.. జనసేన దూసుకుపోతోంది.. !

ఏపీ ప్రతిపక్షం(ప్రధాన కాదు) వైసీపీ ఎప్పుడు ఎక్కడ ఏం జరుగుతోందా? అనే విషయాలను ఆసక్తిగా పరిశీ లిస్తోంది. ముఖ్యంగా కూటమి పార్టీల్లో తప్పులను వెతికేందుకు మాత్రమే వైసీపీ పరిమితం అవుతోందన్న చర్చ కూడా సాగుతోంది. కానీ.. అవే కూటమి పార్టీలు వడివడిగా ముందుకు సాగుతున్నాయి. ఎవరి పని వారు చేసుకుంటున్నారు. ఎవరి శాఖలను వారు ముందుకు నడిపిస్తున్నారు. మధ్యంలో చిన్న చిన్న అవాంతరాలు వచ్చినా.. సర్దుకు పోతున్నారు.కానీ, ఇదేసమయంలో వైసీపీ మాత్రం పని వదిలేసి పరిశీలనకే పరిమితం అయిందన్న వాదన వినిపిస్తోం ది. మరీ ముఖ్యంగా కూటమి కట్టేందుకు, దానిని ముందుకునడిపించేందుకు కీలకంగా వ్యవహరించిన జ నసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఏం చేస్తున్నారా? అని వైసీపీ మరింత ఎక్కువగా పరిశీ లన చేస్తోంది. ఈ పరిణామాలు.. జనసేనపై కంటే కూడా.. వైసీపీ పైనే ఎక్కువగా ప్రభావం చూపుతున్నా యి. ఎందుకంటే.. చూస్తూ కూర్చుంటే అక్కడే ఉండిపోతాం.. చేస్తూ ఉంటే ముందుకుసాగుతాం అనే సామెత గుర్తుంది కదా!.

అలానే.. వైసీపీ ఎక్కడి గొంగళి అక్కడే ఉంది. కానీ.. జనసేన మాత్రం గిరిజన ప్రాబల్య నియోజకవర్గాల్లో జెండా పాతేస్తోంది. ఇది వైసీపీకి అత్యంత ప్రమాదకరమైన సంకేతం. ఎందుకంటే.. ఇప్పటి వరకు వరకు పార్టీ ఓడినా గెలిచినా.. గిరిజనులు జగన్ వెంటే ఉన్నారు. కానీ, ఇప్పుడు పరిస్థితులు మారుతున్నాయి. దీనిని పసిగట్టినా.. జనసేన దూకుడుగా ఉందన్న విషయం తెలిసినా.. వైసీపీ ఎక్కడా ఉలకడం లేదు. పలకడం కూడా లేదు.ఇక, మరో కీలక విషయం.. గ్రామీణ ప్రాంతాల్లోనూ జనసేన దూకుడు పెంచింది. ఇది కూడా ప్రత్యక్షంగా పరోక్షంగా వైసీపీని ఇరుకున పడేసే వ్యవహారమే అనడంలో ఎలాంటి సందేహం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటి వరకు టీడీపీ-వైసీపీ బలంగా ఉన్నాయి. ఇప్పుడు వైసీపీ ఓటు బ్యాంకును తనవైపు తిప్పుకొనేలా జనసేన కూడా వ్యూహాత్మక రాజకీయాలు చేస్తోంది. ఈ పరిణామాలతో గ్రామీణ ప్రాంతంలో జనసేనవికాసం మరో మెట్టు దూరంలోనే ఉందన్న చర్చ పార్టీలో వినిపిస్తోంది. అయినా.. వైసీపీలో కదలిక లేదు. ఆ పార్టీ చూస్తూ కూర్చుంటే.. జనసేన మాత్రం చేసుకుంటూ పోతుండడం గమనార్హం.

# దొంగలు దొరికిపోతారనే భయంతోనే సతీష్ కుమార్‌ను అంతమొందించారు

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పరకామణిలో జరిగిన రూ.100 కోట్ల విదేశీ కరెన్సీ చోరీ కేసులో దొంగలు దొరికిపోతారనే భయంతోనే నాటి విజిలెన్స్ అధికారి సతీష్ కుమార్‌ను అంతమొందించారని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార, ప్రజా సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి సంచలన ఆరోపణలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమల పవిత్రతను మంటగలిపి, దోపిడీకి పాల్పడ్డారని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.కోట్లాది మంది భక్తులు ఎంతో పవిత్రంగా భావించే తిరుమల క్షేత్రంలో గత పాలకులు రాజకీయ కుట్రలకు, దోపిడీకి పాల్పడటం భక్తులను తీవ్రంగా కలిచివేసిందన్నారు. టీటీడీ పరకామణిలో ఏకంగా వంద కోట్ల రూపాయల విదేశీ కరెన్సీ చోరీ జరిగిందన్న వార్త ఆవేదనకు గురిచేసిందన్నారు. 2023 ఏప్రిల్ 29న నాటి విజిలెన్స్ అధికారి సతీష్ కుమార్ ఫిర్యాదు మేరకు ఈ ఘటనపై కేసు నమోదు చేశారని, అయితే ఇంత భారీ దోపిడీకి సాధారణ సెక్షన్లు నమోదు చేయడం వెనుక కుట్ర దాగి ఉందని అనుమానం వ్యక్తం చేశారు. దోపిడీ ముఠా పనిలా ఈ వ్యవహారం నడిచిందన్నారు.ఈ కేసు దర్యాప్తు తీరు అనేక అనుమానాలకు తావిస్తోందని పార్థసారథి అన్నారు. కేసు పెట్టిన నెల రోజుల్లోపే, అంటే మే 31న ఛార్జ్‌షీట్ దాఖలు చేయడం, ఆ మరుసటి రోజే (జూన్ 1న) ఫిర్యాది సతీష్ కుమార్, నిందితుడు రవికుమార్ కలిసి కోర్టులో రాజీ మెమో దాఖలు చేయడం వెనుక ఎవరి ఒత్తిడి ఉందో తేలాలన్నారు. రూ.100 కోట్ల దోపిడీకి బదులుగా నిందితుడు రూ.14.5 కోట్ల ఆస్తులను టీటీడీకి 'దానం' చేసినట్లు చూపించి కేసును నీరుగార్చారని ఆరోపించారు. ఉన్నతాధికారుల ఒత్తిడితోనే సతీష్ కుమార్ రాజీకి అంగీకరించినట్లు విజిలెన్స్ నివేదికలు చెబుతున్నాయని పేర్కొన్నారు. ఈ కేసులో కీలక సాక్షిగా ఉన్న సతీష్ కుమార్ అనుమానాస్పద మృతి వెనుక పెద్ద కుట్ర ఉందని పార్థసారథి అన్నారు. వైఎస్ వివేకానంద రెడ్డి హత్యను గుండెపోటుగా చిత్రీకరించినట్లే, సతీష్ కుమార్ మరణాన్ని కూడా ఆత్మహత్యగా ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సతీష్ సోదరుడు ఇది హత్యేనని చెబుతున్నా, పోలీసుల కంటే ముందే టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆత్మహత్యగా ప్రకటించడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. రాజీ వ్యవహారం కూడా భూమన ఛైర్మన్ అయిన నెల రోజుల్లోనే జరగడంపై లోతైన దర్యాప్తు అవసరమన్నారు.గతంలో పరిటాల రవి, వివేకానంద రెడ్డి హత్య కేసుల్లో సాక్షులు చనిపోయినట్లే, ఈ కేసులోనూ సాక్షులను లేకుండా చేసే కుట్ర జరుగుతోందని ప్రజలు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. వివేకా హత్య కేసులో సీబీఐ దర్యాప్తును వ్యతిరేకించిన వైసీపీ నేతలు, ఇప్పుడు ఈ కేసులో సీబీఐ విచారణ కోరడం వాస్తవాలను నీరుగార్చే ప్రయత్నమేనని విమర్శించారు. గత ప్రభుత్వానికి తిరుమల శ్రీవారిపై భక్తి, గౌరవం లేవని, పవిత్ర క్షేత్రాన్ని దోచుకోవడానికి ఒక అవకాశంగా మాత్రమే చూశారని పార్థసారథి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసులో దోషులు ఎంతటి వారైనా సరే, వారిని చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షిస్తామని ప్రభుత్వం తరఫున ఆయన హామీ ఇచ్చారు.

# సౌదీ రోడ్డు ప్రమాదంలో 45 మంది మృతి...

సౌదీ అరేబియాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది హైదరాబాద్ వాసులు మరణించినట్లు తెలంగాణ హజ్ కమిటీ అధికారికంగా ప్రకటించింది. పవిత్ర ఉమ్రా యాత్రకు వెళ్లిన వీరి ప్రయాణం విషాదాంతంగా ముగిసింది. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన 18 మంది ఉండటం అందరినీ తీవ్రంగా కలచివేస్తోంది. ఈ దుర్ఘటనతో హైదరాబాద్ నగరంలో, ముఖ్యంగా మృతుల కుటుంబాల్లో తీరని విషాదం అలుముకుంది.

**ప్రమాదం జరిగిందిలా...!**

సోమవారం తెల్లవారుజామున మక్కాలో ఉమ్రా యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని, మదీనా నగరానికి బస్సులో బయలుదేరారు. మదీనా నగరానికి సుమారు 25 కిలోమీటర్ల దూరంలో ఉండగా, వీరు ప్రయాణిస్తున్న బస్సు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ఓ డీజిల్ ట్యాంకర్‌ను బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న వేగానికి బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగినట్లు ప్రాథమిక సమాచారం. ఈ భయానక ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న మొత్తం 45 మంది అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. మృతుల్లో 17 మంది పురుషులు, 18 మంది మహిళలు, 10 మంది చిన్నారులు ఉన్నారని హజ్ కమిటీ అధికారులు తమ ప్రకటనలో వివరించారు.

**ఒకే కుటుంబంలో తీరని శోకం**

ఈ ప్రమాదంలో మరణించిన వారిలో 18 మంది హైదరాబాద్ విద్యానగర్‌కు చెందిన ఒకే కుటుంబ సభ్యులు కావడం ఈ విషాద తీవ్రతను రెట్టింపు చేసింది. రిటైర్డ్ రైల్వే ఉద్యోగి అయిన నజీరుద్దీన్, తన కుటుంబ సభ్యులందరితో కలిసి ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ యాత్రకు వెళ్లారు. మక్కాలో ప్రార్థనలు ముగించుకుని మదీనాకు వెళ్లే మార్గమధ్యంలో వారి కుటుంబంపై విధి ఇలా పగబట్టింది. ఒకేసారి కుటుంబంలోని 18 మందిని కోల్పోవడంతో వారి బంధువులు, స్థానికులు శోకసంద్రంలో మునిగిపోయారు.

**అధికారుల స్పందన, దర్యాప్తు**

ఈ యాత్రను హైదరాబాద్‌కు చెందిన నాలుగు ట్రావెల్ ఏజెన్సీలు నవంబర్ 9వ తేదీన ఏర్పాటు చేశాయి. ప్రమాద వార్త తెలియగానే సౌదీ అరేబియాలోని భారత రాయబార కార్యాలయ అధికారులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారు. సౌదీ అధికారులు ఈ ప్రమాదంపై దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు దర్యాప్తులో తేలాల్సి ఉంది.ఈ విషాద ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి, పలువురు కేంద్ర మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతదేహాలను వీలైనంత త్వరగా హైదరాబాద్‌కు తరలించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఒకే నగరం నుంచి, ముఖ్యంగా ఒకే కుటుంబం నుంచి ఇంత పెద్ద సంఖ్యలో ప్రాణాలు కోల్పోవడం హైదరాబాద్‌లో తీవ్ర విషాదాన్ని నింపింది.

# సౌదీ బస్సు ప్రమాదంపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, జగన్ ప్రగాఢ సానుభూతి

సౌదీ అరేబియాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో తెలంగాణకు చెందిన పలువురు ఉమ్రా యాత్రికులు మరణించడం పట్ల ఆంధ్రప్రదేశ్ రాజకీయ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సహా పలువురు నేతలు మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

ఈ ఘటనపై సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా స్పందించారు. "పవిత్ర ఉమ్రా యాత్రలో తెలంగాణకు చెందిన మన సోదర సోదరీమణులు మరణించారన్న వార్త నన్ను తీవ్రంగా కలచివేసింది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ప్రార్థిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు.మదీనా సమీపంలో జరిగిన ఈ ప్రమాదంలో 42 మంది భారతీయులు మరణించడం హృదయ విదారకమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. మృతుల్లో ఎక్కువ మంది హైదరాబాద్ వాసులు కావడం బాధాకరమని, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని తెలిపారు. మాజీ సీఎం వైఎస్ జగన్ కూడా ఈ దుర్ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "సౌదీలో జరిగిన ప్రమాదం గురించి తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాను. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ కష్ట సమయంలో మృతుల కుటుంబాలకు నా ప్రార్థనలు ఉంటాయి" అని జగన్ పోస్ట్ చేశారు.

అదేవిధంగా మంత్రి నారా లోకేశ్, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూడా ఈ ఘటనపై విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు అవసరమైన సహాయం అందించాలని, మృతదేహాలను గౌరవప్రదంగా స్వదేశానికి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని షర్మిల కోరారు.

# ఈ నెల 19న 'అన్నదాత సుఖీభవ'- పీఎం కిసాన్ నిధుల జమ

- మొదటి పేజి తరువాయి

జేడీలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు పలు సూచలను అధికారులకు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ నిధులు అదేరోజు విడుదల చేయనున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా కలిపి రైతుల ఖాతాల్లో జమ చేయనున్న నేపథ్యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వాటాతో కలిపి మొత్తం రూ.7వేలు అందించనున్నామని రాష్ట్రవ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

ఈనెల 19న రైతు ఖాతాలో నగదు జమ

రాష్ట్రంలో అర్హులైన ప్రతి రైతుకూ అన్నదాత సుఖీభవ పథకం లబ్ధి అందాలని, రైతులకు చేయూతనివ్వడం భారం కాదు.. బాధ్యత అని గుర్తెరగాలి అ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం రెండో విడత అమలు కార్యక్రమం పండుగ వాతావరణంలో జరగాలని అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 19న వైఎస్ఆర్ జిల్లా కమలాపురం నియోజకవర్గంలో అధికారులు... ప్రజా ప్రతినిధులతో కలిసి రైతుల ఖాతాల్లో నగదు జమ చేసేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అవసరమైన చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. %చీూజాూ%లో ఇన్ యాక్టివ్‌గా ఉన్న ఖాతాలను యాక్టివేట్ చేయాలని క్షేత్ర స్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయం చేసుకుని పర్యవేక్షణ చేసి వాటిని సరిచేయాలని సూచించారు. అర్హులైన రైతులు చనిపోయిన పక్షంలో వారి వారసులకు డెత్ మ్యూటేషన్ చేసి ఈ పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు.

**రూ.3077.77 కోట్లు రైతుల ఖాతాల్లో జమ**

అన్నదాత సుఖీభవ పథకం అర్హత ఉన్నవారు ఆన్లైన్‌లో రైతులు నమోదు చేసుకునే విధానాన్ని సులభతరం చేయాలని అధికారులకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. రాష్ట్రంలో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద రెండో విడత 46,62,904 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుందని అధికారులు మంత్రి అచ్చెన్నాయుడుకి వివరించారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద రూ.3077.77 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయనున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిధులు విడుదల చేయనున్నాయని చెప్పారు. ఈ పథకంపై సందేహాల నివృత్తి కోసం టోల్‌ఫ్రీ నంబరును అందుబాటులో ఉంచాలని అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. అన్నదాత సుఖీభవ అందుకునే రైతుల సెల్‌ఫోన్లకు ఒక రోజు ముందే ' సందేశాలు వెళ్లాలి. రైతులు తమ ఖాతాలను యాక్టివేట్ చేసుకునేలా వారికి అవగాహన కల్పించాలి' అని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

**అర్హత కలిగిన రైతులకు పథకం అమలు**

తొలి విడతలో జమకానివి రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులు పరిశీలించి అర్హత ఉన్న వారికి అన్నదాత సుఖీభవ పథకం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా పండగ వాతావరణంలో జరగాలని అధికారులకు సూచించారు. వెబ్‌ల్యాండ్‌లో నమెదు కానివి, అర్హత ఉన్నవారికి అందలేదని రైతుల నుంచి వస్తున్న ఫిర్యాదులు పరిశీలించి అర్హత ఉన్న రైతులకు పథకం అందేలాచర్యలు తీసుకోవాలని సూచించారు. కింది స్థాయి సిబ్బంది గ్రామాల్లో పర్యటించి రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

# ఉగ్రవాదులకు మద్దతు కొనసాగిస్తే.. తీవ్ర పరిణామాలు

- మొదటి పేజి తరువాయి

స్తుందని.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. పాకిస్థాన్‌తో వ్యవహరించే విషయంలో భారత ప్రభుత్వం కొత్త విధానాలను అనుసరిస్తున్నట్లు తెలిపారు. భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటున్న ఉగ్రవాద గ్రూపులకు మద్దతును కొనసాగిస్తే పాక్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఉగ్రవాద ముఠాలను ఎగదోయడం మానుకోకుంటే ఆ దేశ అస్థిత్వమే ప్రమాదంలో పడుతుందన్నారు. భారత ప్రభుత్వం ఎప్పుడూ దేశ ప్రజల పురోగతి, శ్రేయస్సుపై దృష్టి పెడుతుందని.. తన మార్గంలో ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తే, దీటుగా స్పందిస్తుందని జనరల్ ద్వివేది అన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌లో ఉగ్రవాద స్థావరాల ఉనికి గురించి ప్రపంచానికి ఆధారాలు అందించామన్నారు. చర్చలు, ఉగ్రవాదం ఎన్నటికీ కలిసి సాగవని.. రక్తం, నీరు కలిసి ప్రవహించబోవని పాక్‌కు గట్టి హెచ్చరికలు చేశారు. ప్రస్తుతం బ్లాక్‌మెయిల్లకు భయపడే స్థితిలో భారత్ లేదని.. శత్రువులను ఎదుర్కోవడానికి దేశంలోని నేతలంతా ఒక్కతాటిపై పని చేస్తున్నారన్నారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూ కశ్మీర్‌లో పరిస్థితి మెరుగుపడిందన్నారు.

ఇంతకు ముందుతో పోల్చితే పొరుగు దేశమైన చైనాతో భారత్ సంబంధాలు బలపడుతున్నాయని ద్వివేది పేర్కొన్నారు. సరిహద్దుల నిర్వహణపై తాజాగా ఇరుదేశాల మధ్య ఉన్నతస్థాయి చర్చలు జరిగినట్లు తెలిపారు. సైనిక, దౌత్య మార్గాల్లో లోతైన చర్చలు జరిపేందుకు.. భారత్- చైనా సరిహద్దు ప్రాంతాల్లో శాంతియుత పరిస్థితులు కొనసాగించేందుకు ఇరుదేశాలు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

# బాలయ్య జోలికి వస్తే చర్మం ఒలిచేస్తా

- మొదటి పేజి తరువాయి

ఎమ్మెల్యే బాలకృష్ణ జోలికి వస్తే చర్మం ఒలిచేస్తామంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు. తాను బాలయ్య అభిమానిగా ఈ హెచ్చరిక చేస్తున్నానని ఆయన స్పష్టం చేశారు.హిందూపురంలో బాలకృష్ణపై కొందరు వైసీపీ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేయడంతోనే ఈ వివాదం మొదలైందని రాజు పేర్కొన్నారు. "హిందూపురంలో కొందరు చిల్లర వెధవలు బాలయ్య గురించి మాట్లాడారు. దీంతో ఆవేశానికి లోనైన మా కార్యకర్తలు వైసీపీ కార్యాలయంపై దాడి చేశారు. ఇది మీకు, మీ అధినేతకు కూడా మా హెచ్చరిక" అని ఆయన వ్యాఖ్యానించారు. కాగా, హిందూపురంలోని వైసీపీ కార్యాలయంతో పాటు, పార్టీ ఇన్చార్జ్ దీపిక రెడ్డి భర్త కార్యాలయంపై కూడా టీడీపీ కార్యకర్తలు దాడి చేయడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# 'ఐబొమ్మ'ను పూర్తిగా మూసివేశాం.. క్షమించండి

- మొదటి పేజి తరువాయి

మొదటి నుండి మాకు నమ్మకమైన అభిమానిగా ఉండవచ్చు. ఏదేమైనా, మీ దేశంలో మా సేవలు శాశ్వతంగా నిలిపివేయబడ్డాయని చెప్పడానికి మేము చింతిస్తున్నాము. నిరాశకు మేము క్షమాపణలు కోరుతున్నాము" అనే సందేశం కనిపిస్తోంది. ఈ వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమ్మడి రవిని ఇటీవల హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేసిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. విశాఖపట్నంకు చెందిన ఇమ్మడి రవి, కరీబియన్ దీవులలో నివసిస్తూ ఐబొమ్మ, బప్పం టీవీ వంటి పైరసీ వెబ్‌సైట్లను నిర్వహిస్తున్నాడు. కొత్త సినిమాల మాస్టర్ ప్రింట్లను దొంగిలించి వాటిని అప్‌లోడ్ చేయడం ద్వారా భారీగా డబ్బు సంపాదించాడు. అయితే, తన భార్యతో విడాకుల ప్రక్రియ కోసం భారత్‌కు వచ్చినప్పుడు ఆమె ఇచ్చిన సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగారు. కూకట్‌పల్లిలోని అతని నివాసంలో రవిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అనంతరం, పోలీసులు రవి చేతే ఐబొమ్మ, బప్పం టీవీ వెబ్‌సైట్లను పూర్తిగా మూసివేయించారు. ఈ పైరసీ దందా ద్వారా సంపాదించిన డబ్బుతో రవి హైదరాబాద్‌లో సుమారు రూ. 3 కోట్ల విలువైన ఇల్లు కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. తాజా పరిణామంతో ఈ రెండు వెబ్‌సైట్లు ఇప్పుడు అందుబాటులో లేకుండా పోయాయి.

# షేక్ హసీనాకు మరణశిక్ష... ట్రైబ్యునల్ సంచలన తీర్పు

- మొదటి పేజి తరువాయి

మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడ్డారన్న అభియోగాల నేపథ్యంలో ఆమెపై పలు కేసులు నమోదయ్యాయి. వాదనలు విన్న ట్రైబ్యునల్ ఆమెను దోషిగా తేల్చింది. అనంతరం ఆమెకు మరణశిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది. గత సంవత్సరం రిజర్వేషన్ల కోసం జరిగిన ఆందోళనలు హింసాత్మకంగా మారి అవామీ లీగ్ గద్దె దిగడానికి కారణమైంది. ఆందోళనకారుల బారి నుంచి తప్పించుకోవడానికి షేక్ హసీనా ప్రత్యేక విమానంలో భారత్‌కు వచ్చారు. ఏడాదికి పైగా ఆమె ఢిల్లీలోని గుర్తు తెలియని ప్రాంతంలో తలదాచుకుంటున్నారు. ఇలాంటి సమయంలో ఆమెకు వ్యతిరేకంగా బంగ్లాదేశ్‌లోని అంతర్జాతీయ క్రైమ్స్ ట్రైబ్యునల్ మరణశిక్ష విధిస్తూ తీర్పును వెలువరించింది. తనపై జరిగిన సుదీర్ఘ విచారణను ఇటీవల షేక్ హసీనా న్యాయశాస్త్రంలో ఒక జోక్‌గా అభివర్ణించారు. షేక్ హసీనా పాలన ముగిసి, తాత్కాలిక యూనస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి బంగ్లాదేశ్‌లో రాజకీయ గందరగోళం నెలకొంది. 2026 ఫిబ్రవరిలో సాధారణ ఎన్నికలు జరగాల్సి ఉన్న తరుణంలో రాజకీయంగా అస్థిరత నెలకొంది.

# 'ఐబొమ్మ' రవి వద్ద 50 లక్షల మంది డేటా ఉంది.. రూ. 20 కోట్లు సంపాదించాడు

- మొదటి పేజి తరువాయి

సైబర్ క్రైమ్ పోలీసులను వారు అభినందించారు.ఈ భేటీ అనంతరం సీపీ సజ్జనార్ మీడియాతో మాట్లాడుతూ.. పైరసీ దేశవ్యాప్తంగా సినీ పరిశ్రమను దెబ్బతీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రధాన సూత్రధారి ఇమ్మడి రవిని ఎట్టకేలకు అరెస్ట్ చేశాం. బాలీవుడ్, టాలీవుడ్‌కు చెందిన వేలాది సినిమాలను ఇతను పైరసీ చేశాడు. పైరసీ ద్వారా సుమారు రూ.20 కోట్లు సంపాదించినట్లు ఒప్పుకున్నాడు. అతని నుంచి రూ.3 కోట్లు స్వాధీనం చేసుకున్నాం" అని తెలిపారు.రవి వద్ద సుమారు 50 లక్షల మంది సబ్‌స్క్రైబర్ల డేటా ఉందని, ఈ డేటాను దుర్వినియోగం చేసే ప్రమాదం కూడా ఉందని సజ్జనార్ హెచ్చరించారు. పైరసీ వెబ్‌సైట్ల ముసుగులో బెట్టింగ్ యాప్‌లను కూడా ప్రమోట్ చేశారని, దీనివల్ల ఎంతో మంది యువకులు ప్రాణాలు తీసుకుని తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చారని అన్నారు. ఒక వెబ్‌సైట్‌ను బ్లాక్ చేస్తే మరోదాన్ని సృష్టిస్తూ.. రవి మొత్తం 65 మిర్రర్ వెబ్‌సైట్లను నడిపినట్లు గుర్తించారు.ఇమ్మడి రవికి ముందు నుంచే నేర చరిత్ర ఉందని, మహారాష్ట్రలో ప్రహ్లాద్ పేరుతో నకిలీ డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డ్ సృష్టించాడని సజ్జనార్ తెలిపారు. కరేబియన్ దీవుల్లో పౌరసత్వం కూడా తీసుకున్నాడని, అమెరికా, నెదర్లాండ్స్‌లో సర్వర్లు ఏర్పాటు చేసి ఈ పైరసీ సామ్రాజ్యాన్ని నడిపాడని వివరించారు. ఈ కేసులో గతంలోనే దుద్దెల శివరాజ్, ప్రశాంత్ అనే ఇద్దరిని అరెస్ట్ చేశామని, రవిపై ఐటీ, కాపీరైట్ చట్టాల కింద మొత్తం 5 కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.

# సంచలన ఆదేశాలు ఇవ్వలేం

- మొదటి పేజి తరువాయి

కాలుష్యం నేపథ్యంలో రాజధానిలో నిర్మాణాలపై నిషేధం విధించేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. పర్యావరణ ఆందోళనలు, అభివృద్ధి మధ్య సమతుల్యం ఉండాలని స్పష్టం చేసింది.ఢిల్లీలో వేగంగా పెరుగుతున్న కాలుష్య సమస్యను అరికట్టేందుకు నిర్మాణాలపై నిషేధం విధించడం వంటి సంచలన ఆదేశాలు ఇచ్చేందుకు సుముఖంగా లేమని ఈ సందర్భంగా కోర్టు స్పష్టం చేసింది. ఈ కాలుష్య సంక్షోభాన్ని పరిష్కరించే లక్ష్యంగా నవంబర్ 19లోగా ఒక ప్రణాళికతో రావాలని కేంద్రాన్ని ఆదేశించింది. తాత్కాలిక పరిష్కారాలతో ఎలాంటి ప్రయోజనం ఉండదని, దీర్ఘకాలిక పరిష్కారాలను రూపొందించాలని సూచించింది.

# శాఖా గ్రంధాలయంలో ఘనంగా కవి సమ్మేళనం



**పలమనేరు,పెన్ పవర్,నవంబరు 17,** పట్టణంలోని శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా సోమవారం కవిసమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా కవి శివకుమార్ మాట్లాడుతూ.. కవిజ్ఞానాన్ని అక్షర సాహిత్యాన్ని కథలు కవిత్వాన్ని సమాజానికి అందిస్తూ సమాజ పురోగతికి తోడ్పడుతాడని అన్నారు. మరో కవి శ్రీనివాస్ మాట్లాడుతూ.. కవులు తమకంటూ ఒక ప్రపంచాన్ని సృష్టించుకుని ఆ ప్రపంచంతో భవిష్యత్తు గురించి సందేశాన్ని ఇస్తారని జాగ్రత్తలు తెలుపుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాల అధికారి హేమకుమార్ ఆధ్వర్యంలో పలమనేరు రచయితల సంఘం అధ్యక్షులు మాధవరెడ్డి, జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు యుగంధర్ మరియు పురప్రజలు కవులను ఘనంగా సత్కరించారు.

## పూరిల్లు దగ్ధమైన బాధితులకు ఆర్థిక సహాయం అందజేసిన వైస్ చైర్మన్ షేక్ రఫీ



**నాయుడుపేట, పెన్ పవర్, నవంబర్ 17**నాయుడుపేట పట్టణంలోని లోతువాని గుంటలో ఆదివారం గ్యాస్ సిలిండర్ పేలి పూరిల్లు దగ్ధమైన బాధితురాలు సుబ్బమ్మకు నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సోమవారం ఆయన స్థానిక టిడిపి నేతలతో కలిసి లోతు వానిగుంట లోని బాదితురాలు నివాసానికి చేరుకుని దగ్ధమైన పూరిల్లు ను పరిశీలించారు. అనంతరం తన వంతు సహాయంగా పదివేల రూపాయల నగదును అందజేశారు. గ్యాస్ సిలిండర్ పేలడంతో సుబ్బమ్మ ఇల్లు పూర్తిగా,పక్కనే ఉన్న రవణమ్మ పాక్షికంగా దగ్ధ మవడాన్ని పరిశీలించిన మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ వారికి పక్కా ఇళ్లు మంజూరు చేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు వినుకొండ ధనంజయ, కె.శ్రీనివాసులు,గుంటూరు లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

## గ్రామ సేవాసమితి ఆధ్వర్యంలో పలమనేరు బార్ అసోసియేషన్ కు కుర్చీలు వితరణ



**పలమనేరు,పెన్ పవర్,నవంబరు 17,** పట్టణంలోని ఫస్ట్ క్లాస్ సివిల్ కోర్ట్ బార్ అసోసియేషన్ కు సోమవారం పెద్దపంజాని మండలం శివాడి గ్రామానికి చెందిన గ్రామ సేవాసమితి ఆధ్వర్యంలో కుర్చీలను బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్.భాస్కర్ చేతుల మీదుగా అందించినట్లు సేవాసమితి అధ్యక్ష, కార్యదర్శులు రామ్మూర్తి,ధనంజయ తెలిపారు. ఈ మేరకు సమితి ప్రతినిధులు మాట్లాడుతూ.. తమ సంస్థ గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న నిరుపేదలకు ఎన్నో సేవలు అందిస్తున్నామని,ఇటువంటి సేవల్లో భాగంగా పలమనేరు బార్ అసోసియేషన్కు కుర్చీలు ఇవ్వాలనే సంకల్పాన్ని నెరవేర్చామన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో పలమనేరు నియోజకవర్గంలో ఉన్న ప్రాంతాలకు తమ సేవలు విస్తరించి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న గిరిజనులకు,ఏ వసతులు లేక ఇబ్బందులకు గురవుతున్నారో అధ్యయనం చేసి మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నిరుపేద మహిళలను గుర్తించి మా సంస్థ ద్వారా చేతి వృత్తులు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించి వాటి ద్వారా వారి జీవనోపాదులు మెరుగుపరచడానికి ప్రయత్నం చేస్తామన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్.భాస్కర్ మాట్లాడుతూ.. గ్రామ సేవా సమితి తమ బార్ అసోసియేషన్ చేస్తున్న సేవలను గుర్తించి కుర్చీలు విరాళంగా ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సేవా సమితి అధ్యక్షులు రామ్మూర్తికి శాలువ కప్పి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ సభ్యులు ఉపాధ్యక్షులు చంద్రశేఖర్,స్పోర్ట్స్ కార్యదర్శి రంజిత్ షా, మహిళా కార్యదర్శి మహేశ్వరి,న్యాయవాదులు నారాయణ రెడ్డి, రాజారెడ్డి,లక్ష్మణరెడ్డి, మహమ్మద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

### కార్తీక మాసం చివరి సోమవారం...

## ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు...





**సీతారాంపురం పెన్ పవర్బినవంబర్ 17**కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా మండలంలోని సిద్దేశ్వరం, భైరవకోన శైవక్షేత్రాల్లో భక్తజన సందడి నెలకొంది. సీతారామపురం లోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో చివరి కార్తీక మాసం సోమవారం కావడంతో భక్తులతో ఆలయం కిటకిటలాడింది. వేకువ జాము నుంచే భక్తులు శివాలయాలకు చేరుకుని అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణాల్లో మహిళలు కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల శివనామస్మరణంతో శివాలయాలు మార్మోగాయి.

# కార్తీక వనభోజనాల్లో పాల్గొన్న సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి





**వెంకటాచలం, (పెన్ పవర్) నవంబర్ 17:**వెంకటాచలం మండలం గొలగమూడిలోని శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి ఆశ్రమంలో నిర్వహించిన కార్తీక వనభోజనాల కార్యక్రమంలో పాల్గొన్న సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. వెంకయ్య స్వామిని దర్శించుకోవడంతో పాటు ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్ని కార్యకలాపాలను సందర్శించిన సోమిరెడ్డి. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.... టీటీడీ జేఈఓగా సుదీర్ఘకాలం సేవలందించిన బాలసుబ్రహ్మణ్యం గొలగమూడి ఆశ్రమాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నారు. ఒక్క రూపాయి జీతం తీసుకోకుండా వెంకయ్య స్వామి ఆశ్రమంలో సేవందిస్తున్నారు.

ఆశ్రమానికి కోట్లాది రూపాయల ఫండ్ సృష్టించారు. ఆశ్రమ పరిధిలో కట్టిన హాస్టల్, హాస్పిటల్, స్కూలు బిల్డింగ్ అద్భుతంగా ఉన్నాయి. సొంతంగా సబ్ స్టేషన్ కట్టించుకోవడంతో పాటు రూ. 1.50 కోట్లు వెచ్చించి గొలగమూడిలో సిమెంట్ రోడ్లు నిర్మించారు. ఏడాదికి 10 లక్షల మంది భక్తులకు అన్నప్రసాదం అందించడం గొప్ప విషయం. ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ జగదీష్ ప్రతి నెలా గొలగమూడికి వచ్చి పేదలకు వైద్యసేవలు అందిస్తున్నారు.

ఇక్కడ కృత్రిమ అవయవాలు తయారు చేసి అవసరమైన వారికి పంపిణీ చేస్తున్నారు. భక్తులకు ధ్యానమందిరంతో పాటు వసతి కాటేజీలు అందుబాటులో ఉంచారు.

ఐఏఎస్ అధికారిగా ఉద్యోగ విరమణ చేసిన తర్వాత టాటా కంపెనీలో పనిచేసిన బాలసుబ్రహ్మణ్యం ఆ సంస్థ సహకారంతో గొలగమూడిలో రూ. 1 కోటితో హాస్టల్ భవనం కట్టించారు.

భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి ఆశీస్సులు రాష్ట్రానికి, ప్రజలందరికీ ఉండాలని కోరుకుంటున్నాను. పై కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వృదులకు వర్తించు చట్టాలపై అవగాహనా కల్పించిన జూనియర్ సివిల్ జడ్జి కృష్ణప్రియ





**శ్రీకాళహస్తి,పెన్ పవర్,నవంబర్ 17 :** 12 వ అదనపు జిల్లా జడ్జి ఆదేశాలమేరకు తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్నంలోని భరద్వాజ తీర్థం నందు కంచి కామకోటి వృద్ధాశ్రమం నందు న్యాయవిజ్ఞాన సదస్సు జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కృష్ణప్రియ , న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీ,కోర్ట్ సిబ్బంది, ఆశ్రమ వృదులు...మొదలైన పాల్గొన్నారు. వృద్ధులకు పండ్లు అందించారు, అనంతరం ఆశ్రమంను పరిశీలించారు, అక్కడున్న అధికారులను వీరి సంరక్షణ సంబంధించిన వివరాలను తెలుసుకొని,తగు సూచనలు అందించారు.

న్యాయమూర్తి కృష్ణ ప్రియా మాట్లాడుతూ.... వృద్ధులకు సంబంధించిన పెన్షన్లు, ఉచిత న్యాయం మొదలైన అంశాల గురించి అవగాహనా కల్పించారు. మీకు ఏ సమస్య వున్నా అర్జీ రూపంలో తెలిపినచొ పరిష్కరించుటకు ప్రయత్నిస్తామని తెలిపారు. న్యాయ సలహాలకు 15100 సంప్రదించాలని కోరారు.

## ఈ క్రాప్ట్ నమోదు పై అవగాహన కల్పించిన విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ భాస్కర్ నాయక్



**శ్రీకాళహస్తి , పెన్ పవర్,నవంబర్ 17 :** శ్రీకాళహస్తి మండలంలోని టి ఎం వి కండ్రిగ గ్రామంలో రైతు సేవా కేంద్ర నందు ఈ క్రాప్ నమోదు గురించి విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఏం.భాస్కర్ నాయక్ అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ వైస్ ఎంపీపీ దొరయ్ రాజ్ రెడ్డి, %జుశ% సర్పంచ్ సోయిండి. ఈశ్వర్ రెడ్డి, పెనుబాకు కృష్ణమనయుడు, ముని శంకర్ రెడ్డి, లీలయ్య మరియు పానగల్, పెనుబాక, అరవకోత్తూరు, టీఎంవీ కండ్రిగ, చుక్కల నిడిగల్లు,గ్రామ రైతులు పాల్గొన్నారు. మొదట భాస్కర్ నాయక్ మాట్లాడుతూ. ఈ క్రాప్ నమోదు వల్ల ప్రభుత్వం ఇచ్చే రాయితీలు, బ్యాంకు రుణాలు, రైతు గిట్టుబాటు ధర మరియు ధాన్యం కొనుగోలు సమయంలో ఉపయోగ పడుతుంది అని, పై తెలిపిన గ్రామాల రైతులు పేర్లు రైతు సేవాకేంద్రం నందు నోటీసు బోర్డు నందు ప్రధర్శించామని తెలిపారు, అందులో ఏదేని పేర్లు, విస్తీర్ణం, ఆధార్ నెంబర్ వంటి తప్పిదాలు ఉంటే రేపు నెల 17 వరుకు అవకాశం ఉందని తెలిపారు.

## తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించాలి






**తిరుపతి/పెన్ పవర్/నవంబర్ 17** శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలలో భాగంగా టీటీడీ తరుపున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గారు. తిరుచానూర్ పద్మావతి ఆలయానికి చేరుకున్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గారికి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే పులివర్తి నాని గారు, టీటీడీ అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు. పద్మావతి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో కలసి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పులివర్తి నాని గారు. ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలో మంత్రిగారు, ఎమ్మెల్యే గారు. ఆలయంలోని మండపంలో వేదపండితుల ఆశీర్వాదం అందుకున్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే పులివర్తి నాని గారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## వెలగని వీధి దీపాలు... చోద్యం చూస్తున్న అధికారులు..

**పది స్తంభాలకు ఒకే లైట్...**



**సీతారామపురం పెన్ పవర్బినవంబర్ 17** సీతారామపురం గ్రామపంచాయతీలోని పలు కాలనీలలో. మరియు అమ్మవారి శాల మెయిన్ బజార్ నందు 10 స్తంభాలకు గాను ఒకే లైట్ వెలగడం అధికారులు నిర్లక్ష్యానికి మరియు గ్రామపంచాయతీ అధికారుల నిర్లక్ష్యానికి ఇది ఒక సాక్ష్యం. నిత్యం ప్రజలు ఎక్కువగా ఈ రహదారి నందు నడుస్తూ వెళ్తూ ఉంటారు. అందులో ఈ చలికాలంలో విషపూరితమైన పలురాకాల జీవరాసులు తిరుగుతూ ఉంటాయి. వెలుతురు లేకపోవడంతో గ్రామ ప్రజలకు ఇబ్బందికరంగా ఉంది. ఏ విషయపరితమైన జీవరాసులు కరిస్తాయని భయంతో నిత్యం భయాందోళనలతో జీవిస్తున్నారు. కావున అధికారులు మరియు పంచాయతీ వాళ్ళు స్పందించి మిగిలిన స్తంభాలు కూడా లైట్లు వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు

## శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం, జొన్నవాడ క్షేత్రం,



**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ నవంబర్ 17.** కార్తీక మాసం నాల్గవ సోమవారం సందర్భంగా ఆలయ ప్రాంగణం నందు ఆలయ అర్చకులు, వేద పండితుల మంత్రోచ్చారణ లతో ఉదయం మహారుద్ర హోమం సాయంత్రం అధికార రాతి నందీశ్వరునికి ప్రదోషకాల అభిషేకం అత్యంత వైభవంగా జరిగినది. రుద్ర హోమం కార్యక్రమానికి నెల్లూరు వాస్తవ్యులు శ్రీ తుమ్మగుంట రమణయ్య నాయుడు శ్రీమతి విమలమ్మ దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. ముందుగా ఉదయం ప్రధాన ఆలయంలో గణపతి పూజ, శ్రీ స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలు జరిపించి మంగళ వాయిద్యాల నడుమ పూజా ద్రవ్యములతో ఆలయ ప్రదక్షిణ చేసి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హోమగుండం వద్ద గణపతి పూజ, పుణ్యాహవాచనం కార్యక్రమాలతో హోమం ప్రారంభించడం జరిగినది. తదుపరి అగ్ని ప్రతిష్ట, అగ్ని సంస్కారం, లక్ష్మీ గణపతి హోమం, నక్షత్ర సహిత నవగ్రహ హోమం, 11 మంది రుత్వికులు చే మహా రుద్ర హోమం, శ్రీ సూక్త దుర్గాసూక్త సహిత ఖడ్గమాల హోమం, మహా పూర్ణహుతి కార్యక్రమాలు వేద మంత్రోచ్చారణలతో అత్యంత వైభవంగా జరిగినది. త్రయోదశి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో కొలువై ఉన్న శ్రీ అధికార రాతి నందీశ్వరునికి ఏకాదశ ద్రవ్యాలు ప్రత్యేక పుష్పాలంకరణతో అభిషేక కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీ తిరుమూరు అశోక్ రెడ్డి గారు, కార్యనిర్వహణాధికారి శ్రీ అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి గారు, పాలక మండలి సభ్యులు శ్రీ నక్కల శివకృష్ణ గారు, శ్రీ తిరువాయిపాటి నందకుమార్ గారు, శ్రీమతి జొన్నలగడ్డ వరలక్ష్మి గారు, శ్రీ కీలుకుప్ప శ్రీనివాసులు గారు, శ్రీమతి సురాయపాలెం ప్రత్యూష గారు, శ్రీ ముంగర సుధాకర్ గారు ఆలయ అర్చకులు సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు

# డిజిటల్ హెల్త్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి..... వీఎస్‌యూ వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు.




**వెంకటాచలం, (పెన్ పవర్) నవంబర్ 17:** ప్రభుత్వం అందిస్తున్న డిజిటల్ హెల్త్ సేవలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంవైస్%-%ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. నెల్లూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం సోషల్ వర్క్ విభాగం ఆధ్వర్యంలో, ప్రధాన్ మంత్రి ఉచ్చతర్ శిక్ష అభియాన్ సహకారంతో "ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ పై ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ.....సమాజంలో ఆరోగ్య అవగాహన పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ముఖ్యంగా 'ఆభా' అకౌంట్ ద్వారా వైద్య సేవలు మరింత పారదర్శకంగా, సులభంగా సామాన్యులకు అందుబాటులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు.

కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొన్న ఏసిఎస్ఆర్ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ %డ% హాస్పిటల్ నోడల్ అధికారి డా. పి.వి. సుశీల్ కుమార్ మాట్లాడుతూ...... ఆభా అకౌంట్ ప్రయోజనాలు, నమోదు విధానం, డిజిటల్ ఆరోగ్య హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. దేశవ్యాప్తంగా ఆరోగ్య సేవలను ఒకే డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లో ఏకీకృతం చేయడం ద్వారా చికిత్స ప్రక్రియ వేగవంతం అవుతుందని, అత్యవసర పరిస్థితుల్లో రోగి ఆరోగ్య చరిత్రను వెంటనే యాక్సెస్ చేయడం ద్వారా ప్రాణరక్షణ మరింత సమర్థవంతంగా సాధ్యమవుతుందని వివరించారు.

గౌరవ అతిథిగా పాల్గొన్న వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత మాట్లాడుతూ..... విద్యార్థులు ఆరోగ్య సేవల డిజిటలైజేషన్‌పై అవగాహన పెంపొందించుకుని, ఈ విషయాన్ని తమ కుటుంబాలకు, సమాజానికి కూడా చేరవేయాలని సూచించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.

అలాగే కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ విజయ మాట్లాడుతూ..... డిజిటల్ హెల్త్ సర్వీసెస్ వినియోగం భవిష్యత్తులో ఆరోగ్య రంగానికి మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. నేటి తరం విద్యార్థులు ఆరోగ్య సురక్షితతతో పాటు డిజిటల్ అవగాహన కలిగి ఉండటం తప్పనిసరి అని ఆమె అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ మరియు కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్. మధుమతి, డాక్టర్ బి.వి. సుబ్బారెడ్డి, సోషల్ వర్క్ విభాగం అధ్యాపకులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గాన్ని అణచివేయాలని చూస్తే చరిత్రలో చూడని ఉద్యమాలను చూస్తారు

- 12 గంటల పని విధానాన్ని రద్దు చేయాలి
- ఐఎఫ్టియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట కార్మికుల నిరసన

**తిరుపతి/ పెన్ పవర్ / నవంబర్ 17:-**

కార్మిక వర్గాన్ని యాజమాన్యాలకు కట్టు బానిసలుగా మార్చేందుకు తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లు అమలులోకి తీసుకొని రావద్దని కార్మిక సంఘాలు కోరుతుంటే రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం మేడే ద్వారా సాధించుకున్న రోజుకి 8 గంటల పనిని ఓటితో కలిపి 12 గంటల పని దినంగా పెంచుతూ చట్టం తీసుకురావడం దుర్మార్గమని, కార్మిక వర్గాన్ని అణచివేయాలని ప్రయత్నిస్తే చరిత్రలోనే కనివిని ఎరుగని ఉద్యమాలను చూడాల్సి వస్తుందని ఐఎఫ్టీయూ నేతలు స్పష్టం చేశారు. 12 గంటల పని విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఐఎఫ్టియు ఆధ్వర్యంలో కార్మికులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం తమ డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్కు అందజేశారు ఈ సందర్భంగా ఐఎఫ్టియు తిరుపతి జిల్లా కోశాధికారి కుడుం విజయ్ కుమార్ మాట్లాడుతూ 12 గంటల పని విధానానిక సంబంధించిన సవరణల బిల్లును 2025 సెప్టెంబర్ 19న అసెంబ్లీలో ఆమోదించి, చట్ట సవరణ చేస్తూ నవంబర్ 3 న జీవో నెంబర్ 23 విడుదల చేసిందన్నారు. పని గంటలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 23ను రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులతో పాటు ఆప్కాస్ లో ఉన్న కార్మికుల, ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆటో మోటార్, హమాలీ రంగాలకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని, కార్పొరేట్లకు, వివిధ సంస్థలకు విచ్చల విడిగా ఉచితంగా భూములను, రాయితీలను కట్టబెట్టే విధానాలను నిలిపి వేయాలని కోరారు. గూగుల్ డేటా వంటి పర్యావరణ వ్యతిరేక విధ్వంసకర











పరిశ్రమలకు అనుమతులు నిరాకరించాలన్నారు. అంగన్వాడీ జిల్లా నాయకురాలు జె.గంగాదేవి మాట్లాడుతూ అంగన్వాడీ, ఆశ వంటి స్కీమ్ రంగాల వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కార్మికుల కనీస వేతనం 26 వేల రూపాయలకు తక్కువ కాకుండా ప్రకటించాల న్నారు.బిఓసి బోర్డు పథకాలను అమలు చేయాలని, ప్రభుత్వం వాడుకున్న నిధులను బోర్డుకు జమ చేయాలన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని. తొలగించిన కాంట్రాక్టు కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని, నిర్వాసితులకు పర్మినెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు, స్ట్రీట్ వెండర్స్ యాక్టుకు విరుద్ధంగా విశాఖలో, ఇతర నగరాలలో, పట్టణాల్లో అక్రమంగా తొలగించిన వీధి విక్రయిదారులందరిని యధాస్థానంలో పెట్టి వారికి రుణ సౌకర్యం కల్పించి పక్కా హక్కులు కల్పించాలని. కార్మిక వర్గాలకు, ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలు అమలు చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ తిరుపతి నగర కమిటి అధ్యక్షురాలు సుజాత, నాయకురాలు శశికళ, ఆటో యూనియన్ నాయకులు మల్లి, రవి, శీను, హుస్సేన్, బాబు, వేమయ్య, అభిరామ్, ఉదయ్, చిరంజీవి, బాలకృష్ణ, మోహిత్, రాఘవేంద్ర, రాములు, వెంకటేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

# సాక్షులను అంతం చేసే వైసిపి పాత పద్ధతి పై విచారణ చేపట్టాలి-ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ...




**నాయుడుపేట, పెన్ పవర్, నవంబర్ 17** సాక్షులను అంతం చేసే

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాత పద్ధతిపై నిజమైన విచారణ జరిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ డిమాండ్ చేశారు.?తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పరకామణి కేసులో కీలకంగా ఉన్న మాజీ విజిలెన్స్ అధికారి వై.సతీష్ కుమార్ అనుమానాస్పద మృతిపై వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ చీకటి చరిత్రను మరోసారి గుర్తు చేస్తోందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ ఆరోపించారు.సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు.సాక్షులు అడ్డుగా ఉన్నారని భావించినప్పుడు వారిని అంతం చేయడమనేది వైసీపీకి పాత అలవాటని గుర్తు చేశారు.గతంలో పరిటాల రవి హత్య,మాజీ మంత్రి వై.ఎస్. వివేకానంద రెడ్డి హత్య ఉదంతాలలో సాక్ష్యాధారాలను అణచివేయడానికి, కేసులను తప్పుదోవ పట్టించడానికి జరిగిన ప్రయత్నాలను రాష్ట్ర ప్రజలు ఎవరూ మర్చిపోలేదన్నారు.

? ప్రస్తుతం అదే పద్ధతిని టీటీడీ పరకామణి అవినీతి కేసులో వైసీపీ వారు అనుసరిస్తున్నారని అన్నారు. అవినీతిని బయటపెట్టిన సతీష్ కుమార్ గారి అనుమానాస్పద స్థితిలో బలితీసుకున్నారని తెలిపారు.ఇది సాధారణ మృతి కాదని,కేసును నీరుగార్చే ప్రయత్నంలో జరిగిన రాజకీయ హత్య అని తమకు బలమైన అనుమానం ఉందని అన్నారు. ?సతీష్ కుమార్ మృతిని సైతం అధికార పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ మీదకు నెట్టడానికి, బురద జల్లడానికి ప్రయత్నం చేస్తారన్నారు.కానీ ఆ అబద్ధపు ప్రచారాలను రాష్ట్ర ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు.నిజమైన విచారణ జరిపితే ఈ చీకటి పనులు చేసిన వారి నిజ స్వరూపం బయటపడుతుందని డిమాండ్ చేశారు.?టీటీడీ పవిత్రతను కాపాడటానికి,అలాగే సతీష్ కుమార్ మృతికి న్యాయం జరగాలంటే,ఈ మొత్తం వ్యవహారంపై నిష్పక్షపాత విచారణకు తక్షణమే ఆదేశించాలని డా.నెలవల విజయశ్రీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మొంథా తుఫాన్ భాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ





**శ్రీ కాళహస్తి,పెన్ పవర్,నవంబర్ 17 :**సోసియల్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఏకం యుయస్ఏ వారి ఆర్థిక సహకారంతో రేణిగుంట మండలం పద్మా నగర్ లో ఉన్నటువంటి 60 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపించడం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రేణిగుంట మండల టిడిపి పార్టీ సీనియర్ నాయకులు అప్పిరెడ్డి , రాజశేఖర్ రెడ్డి,మాట్లాడుతూ పద్మా నగర్ లో తుఫాన్ కారణంగా వరద నీరు ఇంట్లోకి వచ్చి నష్టం జరిగిందని, దీనిని గుర్తించిన సిర్డ్స్ సంస్థ ఏకం యుయస్ఏ వారి ఆర్థిక సహకారం తో 22 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం చాలా అభినందనీయమని తెలిపారు.ఏకం యుయస్ఏ వారికి పద్మా నగర్ తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాస్ చైల్డ్ ఫండ్ ఇండియా ప్రాజెక్ట్ డైరెక్టర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ సిర్డ్స్ సంస్థ ఎక్కడ విపత్తు వచ్చినా ముందుంటూ పేద ప్రజలకు సహాయం చేస్తుందని అందులో భాగంగా ఏకం యుయస్ఏ వారి ఆర్థిక సహకారంతో 22 రకాల సరుకులు పంపిణీ చేయడం హర్షనీయం అని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో సిర్డ్స్ సంస్థ ప్రధాన కార్యదర్శి మరుపూరి హేమ శేఖర్ మాట్లాడుతూ సిర్డ్స్ సంస్థ మహిళలు మరియు పిల్లల కోసం పని చేస్తుంది అందులో భాగంగా మొందా తుఫాను కారణంగా పద్మా నగర్ లో దెబ్బతిన్న 60 కుటుంబాలకు ఏకం యుయస్ఏ వారి సహకారంతో నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిర్డ్స్ సంస్థ ప్రాజెక్టు ఇంచార్జ్ తేజోవతి వాలంటీర్ మంజుల, మెబీనా, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


## ఫైర్ స్టేషన్ జిల్లా అధికారులు పరిశీలన



**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ నవంబర్ 17** బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలోని మలి దేవి కాలువ పక్కన నూతనంగా నిర్మిస్తున్న ఫైర్ స్టేషన్ యొక్క భూమి పూజ, మరియు శిలాఫలకం ఆవిష్కరణ కార్యక్రమం యొక్క పనులను జిల్లా అగ్నిమాపక అధికారులతో కలిసి పర్యవేక్షిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి గారు.... ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ తో పాటు వైస్ చైర్మన్ ఎరటపల్లి శివకుమార్ రెడ్డి, జిల్లా అగ్నిమాపక అధికారి వి. శ్రీనివాసులు రెడ్డి, టిడిపి నాయకుడు మోర్ల మురళి, మరియు అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.....

# శివయ్య సేవలో ఐటిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.





**శ్రీకాళహస్తి, పెన్ పవర్,నవంబర్ 17 :**ఐటీడీపి రాష్ట్ర ప్రధానా కార్యదర్శి దేవ భక్తుని శివకృష్ణ వారి జన్మదినం సందర్భంగా కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనార్థం విచ్చేశారు.వీరికి తిరుపతి పార్లమెంట్ ఐటీడీపి అధ్యక్షులు యాచేంద్ర టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బాలాజీ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గం ఐటీడీపి అధ్యక్షులు ఖాదర్, మరియు పవన్ వీరికి దర్శన ఏర్పాట్లు, వేదపండితుల ఆశీర్వచనం చేసి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# అత్యున్నత స్థాయి భద్రతా ఏర్పాట్లు - రాష్ట్రపతి పర్యటనపై సమీక్ష





**తిరుపతి/పెన్ పవర్/నవంబర్ 17**గౌరవ భారత రాష్ట్రపతి గారు తిరుపతి%-%తిరుమల పర్యటన నిమిత్తం ఈనెల 20 మరియు 21 తేదీలలో రానున్న నేపథ్యంలో, ఈ రోజు జరిగిన ASL (Advance Security Liaison) సమావేశంలో మొత్తం భద్రతా ఏర్పాట్లపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

తిరుపతి ఎయిర్పోర్ట్లో జరిగిన ASL%సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఐఏఎస్, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పర్యటనలో అమలు చేయాల్సిన భద్రతా చర్యలు, మార్గ నమూనాలు, కీలక పాయింట్లలో తీసుకోవలసిన జాగ్రత్తలపై విస్తృతంగా చర్చించారు.

అనంతరం ఎయిర్పోర్టు నుండి తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం వరకు పర్యటన మార్గాన్ని పరిశీలించారు. అక్కడ టీటీడీ జేఈవో శ్రీ వీరబ్రహ్మం, ఐఏఎస్., గారితో కలిసి ఆలయంలో దర్శనం చేసి, భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.తదుపరి, తిరుమల శ్రీ పద్మావతి అతిథి గృహం సమావేశ మందిరంలో జరిగిన మరొక %ాూూా% సమీక్షా సమావేశంలో టీటీడీ అదనపు ఈఓ శ్రీ వెంకయ్య చౌదరి, జిల్లా కలెక్టర్ శ్రీ వెంకటేశ్వర్లు, ఐఏఎస్, జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్, టీటీడీ ఎస్వో శ్రీ మురళీ కృష్ణ, ఐపీఎస్.,గార్లు రాష్ట్రపతి పర్యటనకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లను విస్తృతంగా సమీక్షించారు.రాష్ట్రపతి గారి పర్యటనను అత్యున్నత భద్రతా ప్రమాణాలతో నిర్వహించేందుకు తిరుపతి పోలీసులు జిల్లా పరిపాలన టీటీడీ విభాగాలు సమన్వయంతో పని చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., మాట్లాడుతూ, బందోబస్తు సిబ్బంది వినియోగం, మార్గమధ్య డ్యూటీలు,అత్యవసర పరిస్థితుల్లో స్పందన చర్యలు (%ు=ు%),ఆలయ పరిసర ప్రాంగణంలో మానిటరింగ్, సీసీ కెమెరా పర్యవేక్షణ,యాక్సెస్ కంట్రోల్, బారికేడింగ్, సున్నితమైన పాయింట్లలో అదనపు సిబ్బంది నియామకం వంటి అంశాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు.

అదేవిధంగా ఏరియా డామినేషన్, రోప్ పార్టీ, బాంబ్ డిస్పోజల్ టీమ్ (BD) నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, మెడికల్ టీమ్స్, అగ్నిమాపక శాఖ, టీటీడీ విజిలెన్స్, అత్యవసర స్పందనా బృందాలు పర్యటన వ్యవధిలో సిద్ధంగా ఉండాలని సూచించారు.

అనంతరం అధికారులు తిరుమల శ్రీవారి ఆలయం వరకూ పర్యటన మార్గాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రవి, మనోహర ఆచారి, శాంతిభద్రతలు ఐ. రామకృష్ణ (తిరుమల), డిఎస్పీలు వెంకట నారాయణ, ఎస్.బి. రామకృష్ణ ఆచారి, ట్రాఫిక్ డిఎస్పీ విజయశేఖర్ (తిరుమల) మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.







## పునాబాకలో కోటి సంతకాల సేకరణ చేపట్టిన వైఎస్ఆర్సిపి నాయకుడు అట్ల కృష్ణయ్య...




**పెళ్లకూరు, పెన్ పవర్,నవంబర్ 17** ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ పెళ్లకూరు మండలం పునాబాక పంచాయితీ లో అట్ల కృష్ణయ్య కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.తమ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆదేశాలతో వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి పిలుపుమేరకు కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటీకరణకు చేస్తున్న కుట్రలను కోటి సంతకాలు పూర్తి చేయడం ద్వారా అడ్డుకుంటామని ఈ సందర్భంగా ఆయన అన్నారు.అనంతరం స్థానిక వైసీపీ నాయకులతో కలిసి పునాబాక లో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## బ్రిటిష్ నియంతృత్వాన్ని ఎండగట్టిన గ్రంథాలయ ఉద్యమం - డిప్యూటీ డీఈవో గంగాధర్



**పెన్ పవర్,నవంబర్ 17,అద్దంకి** : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మూడవరోజు సోమవారం నియోజకవర్గం కేందమైన అద్దంకి గ్రంధాలయ శాఖ నందు జరిగినది. ఈ కార్యక్రమనకు గ్రంథాలయ వారోత్సవాల ప్రోగ్రాం ఆర్గనైజర్ మన్నం త్రిమూర్తులు అధ్యక్షత వహించినారు. ముఖ్యఅతిథిగా బాపట్ల జిల్లా డిప్యూటీ విద్యాశాఖ అధికారి ధర్మవరపు గంగాధర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.గంగాధర్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ నియంత పోకడలను, పాలనలను గ్రంథాలయ ఉద్యమం ద్వారా ప్రజల్లో చైతన్యం నింపి బ్రిటిష్ నియంత పాలనను ఎండగట్టిన గ్రంథాలయస్ఫూర్తి దేశ చరిత్రలో అందరికీ ఆదర్శమని అన్నారు. రిటైర్డ్ ఆర్జెడి డాక్టర్ ఉబ్బ దేవ పాలన మాట్లాడుతూ నాడు స్వాతంత్ర సమరంలో గ్రంథాలయ ఉద్యమకారులు డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్, అయ్యంకి వెంకటరమణయ్య, పాతూరు నాగభూషణం, రఘుపతి వెంకటరత్నం నాయుడు, గాడి చర్ల సర్వోత్తమ రావు, ఆదిరాజు వీరభద్రరాజు మొదలగు వారైన మహానుభావులు అందరికీ మనం రుణపడి ఉన్నామని ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహతో ప్రజలను పుస్తక పఠనంలో చైతన్య పరచారన్నారు. గ్రంథాలయాలే మౌన దేవాలయాలు అని అన్నారు. ఈ గ్రంథాలయంలో 1975లో నా పేరును నమోదు చేసుకున్నానని అది ఇప్పటికీ ఇలాగే ఉన్నదని అన్నారు. ఇనుప స్టాండ్తో కూడిన 400 పుస్తకాలు ఈ గ్రంథాలయానికి దేవ పాలన అందించారు. ఈ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను బాధ్యతగా తీసుకున్న మన్నం త్రిమూర్తులను వక్తలు అభినందించారు. కార్యక్రమం చివర ప్రోగ్రాం ఆర్గనైజర్ త్రిమూర్తులు అందరి చేత గ్రంథాలయ వారోత్సవాల ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అద్దంకి శాఖ గ్రంథ పాలకురాలు సిహెచ్ . వి . ఎల్ వసుంధర దేవి, కాటూరి నరసయ్య,పిసిహెచ్ కోటయ్య, లకరాజు శ్రీనివాసరావు,మల్లాది శ్రీనివాసరావు, దివాకర్ దత్తు,ఎస్కె రఫీ, సుబ్రహ్మణ్యం, శశిధర్, ఆంటోనీ,రమేష్,, సాహితీ సాంస్కృతిక సంస్థల సభ్యులు, కార్ స్టాండ్ యజమానులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సహకార కేంద్ర బ్యాంకు మరియు నాబార్డు వారి ఆధ్వర్యంలో కళాజాతర

**పిల్లలకు సైబర్ నేరాలపై మరియు లోన్ యాప్స్ ద్వారా కలిగే నష్టాలపై అవగాహన**






**పెన్ పవర్, నవంబర్ 17, సంతమాగులూరు:** ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు మరియు నాబార్డు వారి ఆధ్వర్యంలో సంతమాగులూరు బ్రాంచ్ కొమ్మాలపాడు సొసైటీ పరిధిలోని మక్కెనవారిపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నందు సోమవారం కళాజాతర నిర్వహించారు. ఈ జాతర కార్యక్రమములో పిల్లలకు సైబర్ నేరాలపై మరియు లోన్ యాప్స్ ద్వారా కలిగే నష్టాలపై అవగాహన కలిగించారు. తల్లిదండ్రులకు బ్యాంకు ఖాతాలు యొక్క ఉపయోగాలు, పొదుపు, రుణాల డిపాజిట్లు అనేకమైన అంశాలపై అవగాహన చేశారు. రాజారాం కళాజాత బృందం వారిచే ఈ కార్యక్రమం నిర్వహించటమైనదని కొమ్మాలపాడు సి ఈ ఓ నూనె సునీల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు బ్రాంచ్ మేనేజర్ ఉమా సూపర్వైజర్ ఏడుకొండలు నాయక్ సొసైటీ ప్రెసిడెంట్ కోయ నరసింహారావు పాల్గొన్నారు. సొసైటీ సీఈఓ నూనె సునీల్ కుమార్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ ఖాసిం సైదులు, గ్రామ పెద్దలు కోయా శివ కోటి, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## కూలి పనికి వెళ్లిన మహిళను కాటేసిన పాము మార్గమధ్యంలోనే మృతి



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 17:** చిలకలూరిపేట: రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగన్న పాలెం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. కూలి పనులకు వెళ్లిన ఓ వివాహితను పాము కాటు వేయడంతో ఆమె చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందింది.గంగన్న పాలెం గ్రామానికి చెందిన జటావతు ప్రియంతి బాయి (26), భర్త గణేష్ నాయక్. ఈమె ఈరోజు ఉదయం సుమారు 9:00 గంటలకు కోమిటినేని వారిపాలెం గ్రామ సమీపంలో మురుకుంట్ల శివప్రసాద్ అనే వ్యక్తికి చెందిన పొలంలో పత్తి తీసే కూలి పనికి వెళ్లారు. ఉదయం 11:45 గంటల సమయంలో పొలంలో పని చేస్తుండగా ఆమె ఎడమ కాలు యాంకిల్ (చీలమండ) వద్ద రక్తపింజర పాము కాటు వేసింది.పాము కాటు వేసిన వెంటనే తోటి కూలీలు ఆమెను చికిత్స నిమిత్తం చిలకలూరిపేటలోని వీర శంకర్ హాస్పిటల్కు ఆటోలో తరలించే ప్రయత్నం చేశారు. అయితే, ఆసుపత్రికి వెళ్లే మార్గమధ్యంలోనే విషం వేగంగా శరీరమంతా వ్యాపించడంతో ప్రియంతి బాయి మృతి చెందింది. ఈమెకు 2019వ సంవత్సరంలో వివాహం జరిగింది, అయితే వీరికి పిల్లలు లేరు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.

## ప్రతి సోమవారం జరిగే పిజిఆర్ఎస్ కు అన్ని విభాగాల అధికారులు హాజరు కావాలి

**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 17.**
ప్రజలు అందించే ఫిర్యాదులు, అర్జీలను విభాగాధిపతులు క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దేశిత గడువు మేరకు పరిష్కరించాలని కమిషనర్ పులి శ్రీనివాసులు విభాగాధిపతులకు స్పష్టం చేశారు. సోమవారం డయల్ యువర్ కమిషనర్, నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో జరిగిన పిజిఆర్ఎస్ లో నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కమిషనర్ తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి అందిన 20 ఫిర్యాదులు తీసుకొని, అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే అర్జీల్లో తక్షణం పరిష్కారం చేయగలిగినవి, కొంత సమయం తర్వాత చేయగలిగినవి వేరువేరుగా లిస్టు తయారు చేయాలన్నారు. డయల్ యువర్ కమిషనర్ కి అందిన అర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. అర్జీల పరిష్కార పురోగతిపై కమిషనర్ చాంబర్ కు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా మేయర్ తో కలిసి ప్రజల నుండి అర్జీలు తీసుకొన్న కమిషనర్ అధికారులతో మాట్లాడుతూ పిజిఆర్ఎస్, ఇతర వేదికల ద్వారా ప్రజలు ఇస్తున్న అర్జీలను సమగ్రంగా పరిష్కారం చేయాలన్నారు. సోమవారం జరిగే కార్యక్రమానికి క్షేత్ర స్థాయి అధికారులు కూడా హాజరైతే సమస్యల పరిష్కారం తేలికవుతుందని పేర్కొన్నారు. అర్జీలు బియండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లడానికి వీలులేదన్నారు. ప్రతి విభాగంలో పిజిఆర్ఎస్, గ్రీవెన్స్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించాలన్నారు. అర్జీల పరిష్కారంపై జిఎంసి పిఎంయు బృందం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు అర్జీలను నేరుగా వెళ్లి పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పరిష్కారం అనంతరం ఫిర్యాదికి సమాచారం తెలియచేయాలన్నారు.



పిజిఆర్ఎస్ ద్వారా 26 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 7, ఇంజినీరింగ్ విభాగం 7, రెవెన్యూ విభాగం 4, ప్రజారోగ్య విభాగం 3, ఉపా సెల్ విభాగం 3 , అకౌంట్స్ విభాగానికి సంబంధించి 2 ఫిర్యాదులు అందాయన్నారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఇంచార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాలకు హాజరైన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి

**నూతన వధూవరులను ఆశీర్వాదించిన మంత్రి రవికుమార్**





**పెన్ పవర్,నవంబర్ 17, అద్దంకి :** నియోజకవర్గం లోని బల్లికురవ మండల పరిధిలోని పలు కార్యక్రమాలకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం హాజరయ్యారు. ముందుగా కొత్తపాలెం గ్రామంలో చల్లగుండ్ల వెంకట స్వామి కుమారుడు వివాహం ఇటీవలే జరుగగా వారి ఇంటికి వెళ్లి నూతన వధూవరులు వీర కోటేశ్వరరావు - హరిత లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నల్లబొక్కలపాడు గ్రామం నందు గుత్తా రోశయ్య - నాగరాజ దంపతుల కుమారుడు వివాహం ఇటీవలే జరుగగా రిసెప్షన్ సందర్భంగా హాజరై నూతన వధూవరులు త్రివిక్రమ్ - నవ్య లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. నల్లబొక్కలపాడు గ్రామంలో యామల వీరకోటేశ్వరావు కుమార్తె వివాహం ఇటీవలే జరుగగా వారి ఇంటికి వెళ్లి నూతన వధువు ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అదే గ్రామంలోని సాయి బాబా ఆలయం 28వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాలకు విరాళాలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మలినీడి గోవిందరావు, సొసైటీ అధ్యక్షులు గొట్టిపాటి లక్ష్మయ్య, కొత్తపాలెం ఎంపీటీసీ ధూళిపాళ్ళ శ్రావణి పున్నారావు, కోయ పేరయ్య,ధూళిపాళ్ళ నాగార్జున వెంకటేశ్వరరావు, గోగినేని అమర్నాథ్, నక్క బొక్కలపాడు మాజీ సర్పంచ్ ధూళిపాళ్ళ హనుమంతరావు, అంబడిపూడి గ్రామ మాజీ సర్పంచ్ మందలపు సుధాకర్, దద్దాల అంజయ్య, ఐటీడీపీ సభ్యులు గోగినేని సతీష్ బాబు, మండల తెలుగు యువత నాయకులు గంగవరపు కాశీరావు, అభిమానులు కార్యకర్తలు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ సీఐఐ సమ్మిట్ విజయవంతం - పెట్టుబడులు, ఉద్యోగాలు వెల్లువ - గళ్ళా మాధవి...



**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 17.** రాష్ట్రాభివృద్ధికి గేరు మార్చి స్పీడ్ ఆఫ్ బిజినెస్ వేగం పెంచిన ప్రభుత్వం - గళ్ళా మాధవి.విశాఖలో 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు సక్సెస్ అవ్వడానికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషే కారణం. రాక్షస పాలన అంతం అవ్వడంతో పారిశ్రామికవేత్తల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరిగి పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద ఎత్తున క్యూ కట్టారని, సదస్సుల్లో 613 ఎంవోయూలు ద్వారా రూ.13 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు కాగా 16 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశం కల్పిస్తున్నారు. అభివృద్ధిని రాష్ట్రమంతటా విస్తరిస్తూ... అభివృద్ధి వికేంద్రీకరణకు ప్రభుత్వం కృషి చేస్తోందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ..... సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ %-% 2025లో ప్రజా రాజధాని అమరావతికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం అంటే రాజధాని అభివృద్ధి ఎంత ప్రాధాన్యం ఇస్తుందో అర్థమౌతుంది. ప్రతిష్టాత్మకమైన క్వాంటం వ్యాలీని అమరావతిలోనే ఏర్పాటు చేయడాన్ని ప్రజలందరూ హర్షిస్తున్నారు. రైట్ ప్లేస్, రైట్ పీపుల్, రైట్ ఇండస్ట్రీ, పద్దతిలో ప్రభుత్వం పెట్టుబడులను ప్రాంతాల వారీగా విభజించి వికేంద్రీకరణ చేయడం గర్వకారణం. ట్రైలర్ కే జగన్ వెన్నులో ఒణుకు మొదలయ్యింది. వైసీపీ ఐదేళ్లల్లో ఒక్క ఫేక్ సీఐఐ సదస్సు చేసి దేశ ప్రజలందరి ముందు అభాసుపాలు చేసి రాష్ట్ర ప్రతిష్టను కోల్పోయేలా చేశారు. కాని నేడు కూటమి ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలను రాష్ట్రానికి రప్పించి పరువు నిలబెడుతున్నారు.

## ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ గుంటూరు బ్రాంచ్ ను సందర్శించిన వెలగలేటి గంగాధర్..



**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 17.**ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్.గుంటూరు బ్రాంచ్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ పవన్ సాదరంగా స్వాగతం పలికారు. ఎండోమెంట్స్ అసిస్టెంట్ కమిషనర్ సుభద్ర ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది క్రెడిట్ సొసైటీలో బ్రాహ్మణులకు ఇంటి, బంగారంపై ఇచ్చే రుణాలు, బ్రాహ్మణ మహిళలకు రుణాలు, బ్రాహ్మణ యువత చిరు వ్యాపారాలు పెట్టుకోవడానికి రుణాలు, అర్చకులకు అర్చకమిత్ర, పురోహిత మిత్ర పథకము బ్రాహ్మణ కార్పొరేషన్ మరియు క్రెడిట్ సొసైటీ మరింత బలోపేతం, క్రెడిట్ సొసైటీ సభ్యత్వాలు చేయడానికి ఏవిధమైన చర్యలు తీసుకోవాలని దానిపై సొసైటీ మేనేజర్ తో చర్చించడం జరిగింది.

ఈకార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ పవన్, చలపతి, బిజెపి రాష్ట్ర పబ్లిసిటీ అండ్ లిటరేచర్ కన్వీనర్ పాలపాటి రవికుమార్ సీనియర్ నాయకులు ఈమని మాధవరెడ్డి జితేంద్ర గుప్తా, ప్రతాప ప్రసాద్, జంధ్యాల సాయి రాదాకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## సిఐ సతీష్ కుమార్ ది హత్య ఖండిస్తున్నాను.. రాచకొండ లక్ష్మయ్య...



**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 17.**కుమ్మర (శాలివాహన) సామాజిక వర్గానికి చెందినటువంటి పోలీస్ అధికారి సిఐసతీష్ కుమార్ ని దారుణంగా హత్య చేసినటువంటి దోషులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల కోసం పార్టీ పెట్టిన జడ శ్రావణ్ కి బాధ్యత ఉంది జడ శ్రావణ్ బడుగు బలహీన వర్గాలకు చెందిన సతీష్ కుమార్ హత్య గురించి కోర్టులో విచారణ చేయాలి వారి భార్య పిల్లలకు తల్లిదండ్రులకి న్యాయం జరిగే విధంగా పోరాడాలి జడ శ్రావణ్ ఒక ఎస్సీ ఎస్టీకి సంబంధించిన వ్యక్తి కాదు బడుగు బలహీన వర్గాలకు అందరికీ న్యాయం చేయగలిగిన నాయకుడు ప్రస్తుతం హైకోర్టు లాయర్ గా ఉన్నారు కాబట్టి వారు వారి పరిధిలో సీఐ సతీష్ కుమార్ కి న్యాయం జరిగే వరకూ పోరాటం చేయాలి వారి వెనక బడుగు బలహీన వర్గాలుగా మేము అందరం అండగా ఉంటామని ఈ ధర్నా సందర్భంగా జడ శ్రావణ్ నికోరుతున్నాను, ఈ హత్య కేసులో ఎవరైతే ఉన్నారో వారిని కఠినంగా శిక్షించే వరకు పోరాటం మహాపుమని గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పోరాటం చేస్తామని లక్ష్మయ్య చెప్పారు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుమ్మరి శాలివాహన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పారేళ్ళ బసవేశ్వర రావు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదురుగా ధర్నా జరిగింది ఈ ధర్నాలో బీసీ సంఘం నాయకులు దేవుళ్ళ మల్లికార్జు రావు ఓబీసీ జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ శాలివాహన జిల్లా అధ్యక్షులు ఏడుకొండలు రజక జనసేవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు మానేపల్లి దుర్గారావు తదితర బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు

## ఈ నెల 20, 21, 22 తేదీల్లో నగరంలో త్రాగునీటి సరఫరాకు అంతరాయం......

కమిషనర్ పులి శ్రీనివాసులు.



**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 17.**తక్కెల్లపాడులోని గుంటూరు నగర పాలక సంస్థ హెడ్ వాటర్ వర్క్స్ పంపింగ్ రిజర్వాయర్ కి వెళ్లే ప్రధాన పైప్ లైన్ పై ఏర్పడిన లీకు మరమత్తుల కోసం ఈ నెల 20వ తేదీ ఉదయం నుండి హెడ్ వాటర్ వర్క్స్ ఫిల్టరేషన్ పాయింట్ ని నిలిపి వేయడం జరుగుతుందని, దీని వలన 20 నుండి 22వ తేదీ వరకు నగరంలో త్రాగునీటి సరఫరాకి అంతరాయం కల్గుతుందని కమిషనర్ పులి శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ హెడ్ వాటర్ వర్క్స్ లో ఏర్పడిన పైప్ లైన్ లీకు వలన త్రాగునీటి వృధా జరుగుతుందని, లీకు మరమత్తు అత్యవసరమన్నారు. మరమత్తు పనుల వలన నగరంలోని నెహ్రూ నగర్, శారదా కాలనీ, వసంతరాయపురం, హెచ్ఎల్ఆర్, హనుమయ్య నగర్, స్తంభాల గరువు, శ్యామల నగర్, గుజ్జనగుండ్ల, కోర్ట్ కాంపౌండ్, ఏటి అగ్రహారం, మార్కెట్ యార్డ్, హౌసింగ్ బోర్డ్, బిఆర్ స్టేడియం, నల్లచెరువు, శ్రీనివాసరావుతోట, కెవిపి కాలనీ, రాజీవ్ గాంధీ నగర్, తారకరామ నగర్ రిజర్వాయర్ల పరిధిలో 20వ తేదీ నుండి 22వ తేదీ ఉదయం వరకు త్రాగునీటి సరఫరా జరగదని, 22వ తేదీ సాయంత్రం పాక్షికంగా, ఆదివారం ఉదయం నుండి యధావిధిగాసరఫరా జరుగుతుందని తెలిపారు. కావున నగర ప్రజలు గుంటూరు నగరపాలక సంస్థకు సహకరించి ముందుగా తగిన ఏర్పాట్లు చేసుకొనవలసినదిగా కోరడమైనది.

# మాదక ద్రవ్యాలను అమ్ముతున్న, కొంటున్న 06 మంది యువకులను అరెస్ట్ చేసిన పాత గుంటూరు పోలీసులు..



**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 17.**గుంటూరు జిల్లాలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో పాత నేరస్తులపై నిఘా పెట్టి, ముమ్మర తనిఖీలు నిర్వహిస్తూ, అటువంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపాలని పోలీస్ అధికారులకు ఆదేశించినట్లు తెలిపిన ఎస్పీ వకుల్ జిందల్..

ఎస్పీ ఆదేశాల మేరకు పాత గుంటూరు పోలీస్ స్టేషన్ సీఐ వెంకట ప్రసాద్ తన పరిధిలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల కేసుల్లో నిందితులుగా ఉన్న పాత నేరస్తులపై నిఘా పెట్టి, వారి కదలికలను ఎప్పటికప్పుడు పసిగడుతూ ఎవరైనా గంజాయి కార్యకలాపాలు నిర్వహిస్తుంటే, వారిపై ఆకస్మిక దాడులు నిర్వహించి అరెస్ట్ చేస్తున్నారు.దీనిలో భాగంగా నిన్న(16.11.2025) పాత గుంటూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని బుడంపాడు బైపాస్ వద్ద గల అన్నపూర్ణ కాంప్లెక్స్ వెనుక ఉన్న ఓపెన్ ఫ్లాట్స్ లో గంజాయి కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని రాబడిన సమాచారం మేరకు ఆకస్మిక దాడులు నిర్వహించి 06 యువకులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి 17 గ్రాముల(మెత్) అనే మత్తు పదార్థాన్ని స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ .

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...

గుంటూరుకు చెందిన 1) ఆళ్ళ. అనిల్ కుమార్ ఏఅనిల్ మరియు 2) చింతల. శ్రావణచంద్ర ప్రసాద్ఏబెంజుమెన్ అనే ఇద్దరు యువకులు స్నేహితులుగా ఉంటూ చెడు వ్యసనాలకు అలవాటు పడి, తమ చెడు వ్యసనాలను తీర్చుకోవడానికి మరియు సులువుగా ఎలాగైనా డబ్బు సంపాదించాలని నిర్ణయము తీసుకోని బెంగళూరు వెళ్ళి (మెత్)అనే మత్తు పదార్థాన్ని తీసుకువద్దామని అనుకున్నారు. అక్కడ వారికి ఎవరు తెలియకపోవడంతో రెండవ వ్యక్తి అయిన శ్రావణ చంద్రకు పరిచయస్తుడైన 3) షేక్.రోషన్ సహాయంతో, రోషన్ స్నేహితుడైన 4)షేక్.నవీద్ సల్మాన్(ఇతను గతంలో బెంగళూరులో మార్కెటింగ్ ఉద్యోగం చేశాడు) ద్వారా బెంగుళూరులో మెత్ అనే మత్తు పదార్థాన్ని విక్రయించే ఫరాజ్ ఖాన్ అనే వ్యక్తినీ పరిచయం చేసుకున్నారు.అనిల్ కుమార్ మరియు శ్రవణ్ చంద్ర ఇద్దరు కలసి బెంగళూరు వెళ్ళి ఫరాజ్ ఖాన్ ను కలసి, అతనికి %=ం%.34,500/-రూపాయలు ఆన్లైన్ లో పెటమ్ ద్వారా చెల్లించి, (మెత్)అనే మత్తు పదార్థం కొనుగోలు చేశారు.అదే విధంగా (3)రోషన్ మరియు (4) నవీద్ సల్మాన్ అనే వ్యక్తులు కూడా ఒక ప్యాకెట్ ను గుంటూరుకి తీసుకు వచ్చినారు. (1) అనిల్ కుమార్, (2)శ్రవణ్ చంద్ర ఇద్దరూ కలసి సదరు మత్తు పదార్థాన్ని అమ్ముకుని, వచ్చిన డబ్బుతో తమ చెడు వ్యసనాలు తీర్చుకుందాం అనుకుని, తమ వద్ద ఎం డి ఎం మత్తు పదార్థం ఉందని తమ స్నేహితులకు తెలుపగా వారిలో 5) మానిగినేటి. గురు మహా రాజుఏగురు, 6) మెడ.రితేష్, %ం/శీ% శ్రీనివాసరావు అనే ఇద్దరు వ్యక్తులు అనిల్ కుమార్ వద్ద వచ్చి వారికి కూడా మెత్ అనే మత్తు పదార్థం త్రాగే అలవాటు ఉన్నదనీ, వారికి కూడా కొద్దిగా ఇస్తే డబ్బులు ఇస్తాము అని అడుగుగా, ఇక్కడ కాదు బుడ%శీ%పాడు బైపాస్ వద్ద గల అన్నపూర్ణ కాంప్లెక్స్ వెనుక ఉన్న ఓపెన్ ఫ్లాట్స్ వద్దకు వస్తే, అక్కడ ఇస్తాను అని చెప్పి, అనిల్ కుమార్ తమ స్నేహితులైన మిగిలిన ముగ్గురు శ్రావణ చంద్ర, రోషన్, నవీద్ సల్మాన్ లతో పాటు తమ వద్ద ఉన్న ఎం డి ఎం మత్తు పదార్థాన్ని తీసుకుని అక్కడకు వెళ్ళి, అప్పటికే అక్కడ మత్తు పదార్థం కోసం వేచివున్న గురు మహారాజ్ మరియు రితేష్ అనే వారికి ఇచ్చుటకు మాట్లాడుకుంటుండగా పాత గుంటూరు సీఐ కి రాబడిన సమాచారం మేరకు అప్పటికే అక్కడ నిఘా పెట్టి, తమ సిబ్బంది సహాయముతో ఆరుగురిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా 1) ఆళ్ళ అనిల్ కుమార్ఏఅనిల్ వద్ద ఉన్న 9 గ్రాములు మరియు 4) షేక్.నవీద్ సల్మాన్ఏనవీద్ వద్ద ఉన్న 8 గ్రాములు(మొత్తం 17 గ్రాములు) మెత్ (%వీణవీ%) అనే మత్తు పదార్థం స్వాదీన పరచుకొని, నిందితులని అరెస్ట్ చేయడం జరిగింది.

గుంటూరు జిల్లాలో గంజాయి మహమ్మారిని కూకటివేళ్ళతో పెకలించి, నిర్మూలించడానికి పటిష్ట ప్రణాళికలు రూపొందించామని, పోలీస్ స్టేషన్ స్థాయిలో ప్రత్యేక పోలీస్ బృందాలను నియమించి, ఈగల్(ఈగాల్) టీం వారితో సమన్వయం చేసుకుంటూ గంజాయి విక్రయం, వినియోగం మరియు సరఫరా చేసే వారిని కనిపెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

గంజాయి కేసుల్లోని పాత నేరస్తులపై నిఘా పెట్టి, వారి కదలికలు, వారు చేసే పనులు, వారి జీవన విధానం, వ్యవహార శైలి వంటివి పరిశీలిస్తూ ఎక్కడైనా ఏవైనా అనుమానాస్పద విషయాలు వారిలో కనిపిస్తే వెంటనే వారిని అరెస్ట్ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామనీ తెలిపారు.తరచుగా గంజాయి కేసుల్లో నిందితులుగా ఉన్న వారిపై పీడీ యాక్ట్ ప్రయోగించడం మరియు నూతన పిట్ నుప్స్ చట్టం ప్రకారం కూడా కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు.పై కేసులో నిందితులను అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనబరిచిన గుంటూరు ఈస్ట్ డి.ఎస్పి అబ్దుల్ అజీజ్ ని, పాత గుంటూరు సిఐ వెంకట ప్రసాద్ ని, ఎస్ఐలు ఎన్ .సి. ప్రసాద్, రెహమాన్ ను మరియు సిబ్బంది నూరుద్దీన్, మురళిలను గుంటూరు జిల్లా ఎస్పి వకుల్ జిందాల్, అభినందించినారు.

# ప్రజలకు సత్వర న్యాయం అందించడమే ప్రజా సమస్యల పరిష్కార వేదిక... ఎస్పీ వకుల్ జిందాల్..





**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 17.**

గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో (17.11.2025) ప్రజల నుండి వచ్చే అన్ని రకాల ఫిర్యాదులను వినడానికి, పరిశీలించడానికి, వాటిపై తక్షణ చర్యలు చేపట్టడానికి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ వేదికలో జిల్లా ప్రజలు ప్రత్యక్షంగా హాజరై తమ సమస్యలు, ఇబ్బందులు, ఫిర్యాదులను ఎస్పీ కి మరియు ఇతర పోలీస్ ఉన్నతాధికారులకు వివరించగా వారు వాటిని ఏకాగ్రతగా విని తగిన చర్యల నిమిత్తం అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...ఎస్పీ స్వయంగా సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్లో మాట్లాడి, ప్రజల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించేందుకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఫిర్యాదును నిర్ణీత గడువులోగా చట్టపరంగా పూర్తి చేయాలని సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఒకసారి వచ్చిన ఫిర్యాదును పూర్తిగా విచారించి, సమస్యను పూర్తిగా పరిష్కరించడం ద్వారా ప్రజలు మరలా పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగకుండా చూడాలని ఎస్పీ ఆదేశించారు.

ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ, వారికి భరోసా, నమ్మకం కలిగించే విధంగా నిలవాలని, బాధితుల పట్ల ప్రతీ అధికారి సానుభూతితో వ్యవహరించాలని స్పష్టం చేశారు.పోలీస్ శాఖ పట్ల ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడానికి, ప్రజలకు అందు బాటులో ఉండే పోలీసింగ్‌ను పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సమస్యలు, ఆస్తి సంబంధిత తగాదాలు, భూ వివాదాలు, రుణ%-%ఆర్థిక సమస్యలు, మోసపూరిత కేసులు, సామాజిక అసౌకర్యాలు, వ్యక్తిగత వివాదాలు వంటి పలు అంశాలకు చెందిన అనేక ఫిర్యాదులు అందాయని, వాటిని వెంటనే విచారణ చేయాలని ఆదేశించారు.ఫిర్యాదు దారునికి తన ఫిర్యాదు యొక్క పురోగతి గురించి, సమాచారం అందించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ (అడ్మినిస్ట్రేషన్) జీవీ రమణమూర్తి , మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి , గుంటూరు వెస్ట్ డీఎస్పీ అరవింద్ , సౌత్ డీఎస్పీ భానోదయ, సీఐ బిలాలుద్దిన్ , ఇతర సీఐలు, ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కారంపూడి పల్నాటి ఉత్సవాలలో అంకళమ్మ దేవాలయానికి ప్రత్యేక విశిష్టత

**ఆదరించే తల్లి అంకళమ్మ**

**పల్నాటి ఆరాధ్య దేవతగా చరిత్ర ప్రసిద్ధి**

**నాటి కళ్యాణపురం నేటి కారంపూడిలో**

**శతబ్దాలుగా కొనసాగుతున్న పూజలు**



ప్రస్తుతం కారంపూడి అని పిలవబడే కార్యామపూడి అసలు పేరు కళ్యాణపురం. పల్నాటి యుద్ధానికి ముందు కళ్యాణపురంలో అంకాళ పరమేశ్వరి అనే పేరుతో ఆ రాజ్య వాసులు పూజించేవారు. పల్నాటి యుద్ధం అనంతరం వీర్లఅంకమ్మ అనే పేరుతో అమ్మవారిని ఈ ప్రాంతవాసులు కోలుచుకోవటం జరిగింది. పార్వతీదేవి అంశగా పల్నాటి వీరులతో కొలవబడి శతబ్దాల చరిత్ర కు తర్కణంగా నిలిచిందిక్కడి అంకాళ పరమేశ్వరి చరిత్ర కధనాల్లో ఆదిపరశక్తిగా పేరుగాంచి చల్లని చూపులతో గ్రామ దేవతగా కొలువుదిరి భక్తులతో పూజలందుకుంటూ ఆరాధ్యదేవతగా విరాజల్లుతొంది. పల్నాటి వీరాచారవంశీకులతో పాటు ఇక్కడి పల్లెల ప్రజలతో పూజలందుకుంటూ కోరిన కోర్కెలు తీరుస్తూ అమ్మల గన్న అమ్మగా పేరుగంచింది. అంకమ్మ, అంకళమ్మ, అంకమరావు, అంకళయ్య వంటి పేర్లు పల్నాటి ప్రజలకు సూపరిచితం. 12వ శతబ్దంలో పల్నాటి యుద్దానికి ముందు బ్రహ్మనాయుడిచే ప్రతిష్టింపబడిన అంకాళ పరమేశ్వరి అమ్మవారి ప్రస్థానం కళ్యాణదుర్గం నుంచి తీసుకొనివచ్చినట్లు చరిత్ర చెబుతుంది. పూర్వం కళ్యాణదుర్గం రాజ్యంలో శైవం మాత్రమే విరాజిల్లుతూ అన్య దేవతలను కొలిచే వారు కాదు. ఈ పరిస్థితి పార్వతిదేవి ద్రుష్టికి వచ్చింది ఆమె అగ్రహాంతో అంకమ్మ, పోతురాజు వంటి 101 శక్తులను సృష్టించి ఆ రాజ్యం పైకి పంపగా ఆ రాజ్యాన్ని పాలిస్తున్న గణపతి వీరసోమరాజు అమ్మవారికి కొలువులు జరిపించి శాంతింపజేసి రాజ్యదేవతగా స్థాపించి పూజించాడు. పల్నాటి యుద్ధ సమయంలో ఆ రాజ్య వారసుడు కొమ్మురాజు ద్వారా పల్నాడుకు చేరిన అంకమ్మ పీఠం కొమ్మురాజు యుద్ధంలో అసువులు బాయటంతో బ్రహ్మన్న ద్వారా కారంపూడిలో పల్నాటి వీరులను కొలవబడి వీర్ల అంకమ్మ, పల్నాటి అంకమ్మగా పేరుగాంచింది. పల్నాటి యుద్ధంలో వీరులు మృతి చెందుతుండగా ఆది చూచి కన్నీటి పర్యంతమైందని దేవాలయ ప్రధాన ప్రహరికి కిటికీ ఏర్పాటు చేసిన నేటికీ యుద్ధ క్షేత్రం అమ్మవారు చూస్తుందని ఇందుకు ప్రతీకగా అమ్మవారి తళ ఎడమ పక్కకు ఒరిగి ఉంటుందని చరిత్ర చెబుతుంది. పల్నాటి యుద్ధంలో అసువులు బాస్తున్న యుద్ధ వీరులను చూసి కన్నీరు పెడుతుందని. ఆ నీరు లోకానికి అరిష్టమని అమ్మవారి విగ్రహం వద్ద చిన్నపాటి గిన్నెను ఏర్పాటు చేయటం నేటికీ దర్శనియం.

## రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వీరవల్లి వంశీ ప్రమాణ స్వీకారం

### శుభాకాంక్షలు తెలిపిన జనసేన యువ నాయకులు మండలనేని చరణ్ తేజ




**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 17:** చిలకలూరిపేట : ఆంధ్రప్రదేశ్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీఆర్డీసీ) డైరెక్టర్ గా వీరవల్లి వంశీ ఇటీవల ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా, చిలకలూరిపేట నియోజకవర్గానికి చెందిన సమన్వయకర్త తోట రాజ రమేష్, జనసేన యువ నాయకులు మండలనేని చరణ్ తేజ మర్యాదపూర్వకంగా వీరవల్లి వంశీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు జన సైనికులు మరియు నాయకులు కూడా పాల్గొన్నారు. వీరంతా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన వీరవల్లి వంశీకి పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలియజేశారు.వీరవల్లి వంశీని ఏపీఆర్డీసీ డైరెక్టర్గా నియమించడం పట్ల జనసేన నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# చంద్రబాబు, పవన్ కల్యాణ్ కృష్ణార్జునుల్లా రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టిస్తున్నారు : ప్రత్తిపాటి

మంత్రి లోకేశ్ సుపరిపాలనలో తనదైన ముద్ర వేస్తున్నారు

కాపు, బలిజ, తూర్పుకాపు, వర్గీయుల ఆత్మీయ సమావేశం, వనభోజనాల కార్యక్రమంలో మాజీమంత్రి ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 17:**
చిలకలూరిపేట: విశిష్టమైన, పరమ పవిత్రమైన కార్తీక మాసంలో అందరూ ఒకచోట చేరి ఆత్మీయంగా, కలిసి మెలిసి ఉండటమనేది వనభోజనాల్లోనే సాధ్యమవుతుందని, కూటమిప్రభుత్వ ఏడాదిన్నర పాలన రాష్ట్ర భవిష్యత్ కు గట్టి పునాది వేసిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.కార్తీక మాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకొని పురుషోత్తమపట్నంలో ఏర్పాటు చేసిన కాపు, బలిజ, తూర్పుకాపు వర్గీయుల ఆత్మీయ సమావేశం.. వనభోజనాలకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రత్తిపాటి.. తొలుత ప్రాంగణంలో ప్రతిష్టించిన శివలింగానికి పూజలు నిర్వహించి, దీపారాధన చేసిన అనంతరం కాపు సోదరుల్ని ఉద్దేశించి మాట్లాడారు.

**చంద్రబాబు, పవన్ కల్యాణ్ కృష్ణార్జునుల్లా రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టిస్తున్నారు**

కల్మషం లేని స్వచ్ఛమైన మనసున్న కాపు సోదరులు అంతా ఈ పర్వదినాన ఒకచోట చేరి సంతోషంగా వనభోజనాల్లో పాల్గొనడం చూస్తుంటే ఎంతో సంతోషం కలుగుతోందని ప్రత్తిపాటి చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కృష్ణార్జునుల్లా రాష్ట్ర ప్రగతిరథాన్ని పరుగులు పెట్టిస్తుంటే, మంత్రి లోకేశ్ వినూత్న ఆలోచనలతో కూటమి ప్రభుత్వ సుపరిపాలనలో తనదైన ముద్ర వేస్తున్నాడన్నా రు. వారి ముగ్గురి ఆలోచనలు, ఆశయాలు ఎప్పుడూ రాష్ట్ర ప్రగతి, ప్రజల యోగ క్షేమాలు, సంతోషమే లక్ష్యంగా ఉంటాయన్నారు. విశాఖ సీఐఐ సమ్మిట్ విజయవంతం రాష్ట్రాన్ని పారిశ్రామికంగానే కాకుండా ఆర్థికంగా, సామాజికంగాను అభివృద్ధి చేస్తుందని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు.
వనభోజనాల కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, షేక్ జమాల్ భాషా, షేక్ అబ్దుల్ కుమీర్, బత్తినేని శ్రీనివాసరావు, అచ్చుకోల భాస్కర్ రావు, దేవిశెట్టి అయ్యప్ప, తోట బ్రహ్మస్వాములు, తోట సత్యం, తోట శ్రీనివాసరావు, తెల్లప్రోలు రామ్మూర్తి, బైరా శ్రీనివాసరావు, నాగబాబు, టీడీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.









## కార్యకర్తల్ని కన్న బిడ్డలకంటే మిన్నగా అభిమానించి, ఆదరించేది 'తెలుగుదేశం' ఒక్కటే: ప్రత్తిపాటి

- యువనేత లోకేశ్ నాయకత్వం పార్టీ సైనికుల్లో చెరిగిపోని నమ్మకం, భద్రత, ప్రోత్సాహాన్ని నింపాయి.
- చంద్రబాబు నాయకత్వబలం పార్టీని దేశ రాజకీయాల్లో ఉన్నతస్థానంలో నిలిపింది.
- రోడ్డు ప్రమాదాల్లో మరణించిన టీడీపీ కార్యకర్తల కుటుంబసభ్యులకు చంద్రన్నబీమా ఆర్థికసాయం చెక్కులు అందించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 17**చిలకలూరిపేట : కార్యకర్తల పార్టీగా పేరున్న తెలుగుదేశం పార్టీ ఎన్నో రాజకీయ విపత్తుల్ని తట్టుకొని నిలిచిందని, స్వర్గీయ ఎన్టీఆర్ స్థాపించిన ముహూర్తబలం.. చంద్రబాబు నాయకత్వబలం దేశ రాజకీయరంగంలో టీడీపీని ఉన్నతస్థానంలో నిలిపాయని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సోమవారం ఆయన ఇటీవల రోడ్డు ప్రమాదాల్లో మరణించిన టీడీపీ కార్యకర్తల కుటుంబాల ఇళ్లకు వెళ్లి, పార్టీ నుంచి మంజూరైన రూ.5లక్షల చంద్రన్నబీమా నగదు చెక్కుల్ని మృతుల భార్యాపిల్లలకు అందించారు. తొలుత పట్టణంలోని సుబ్బయ్య తోట వాస్తవ్యులు, ఇటీవల మరణించిన మద్ది శివశంకర్ గుప్తా ఇంటికివెళ్లిన ప్రత్తిపాటి, కుటుంబసభ్యుల్ని పరామర్శించి, శివశంకర్ సతీమణి శ్రీమతి కన్యాకుమారికి రూ.5లక్షల బీమా సొమ్ము చెక్కును అందించారు. అనంతరం స్థానిక క్యాంపు కార్యాలయంలో యడ్లపాడు మండలం కారుచోల గ్రామానికి చెందిన నల్లజాల రామకోటేశ్వరరావు సతీమణి శ్రీమతి శ్రీలక్ష్మికి చంద్రన్న బీమా సొమ్ము చెక్కును అందించిన ప్రత్తిపాటి. కుటుంబానికి అండగా ఉంటామని ఆమెకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నేతలు, కార్యకర్తల్ని ఉద్దేశించి మాట్లాడారు.

**టీడీపీ సభ్యత్వం .. కష్టసుఖాల్లో తోడుగా నిలిచే ఆపన్నహస్తం.**

టీడీపీ సభ్యత్వం అంటే కేవలం గుర్తింపు కాదని, పార్టీని నమ్ముకున్న కుటుంబాలకు కష్టసుఖాల్లో తోడుగా నిలిచే ఆపన్నహస్తమని ప్రత్తిపాటి చెప్పారు. పార్టీని నమ్ముకున్న కార్యకర్తలను అదుకోవడం, అండగా నిలవడంలో టీడీపీ నాయకత్వాన్ని మించిన నాయకత్వం మరోటి లేదన్నారు. కార్యకర్తల్ని కన్నబిడ్డల కంటే మిన్నగా ఆదరించి, అభిమానించే అధినాయకత్వం టీడీపీకి ఉండటం అందరం గర్వించాల్సిన అంశమన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి లోకేశ్ అటుపార్టీలో, ఇటు ప్రభుత్వంలో వినూత్న కార్యాచరణతో ముందుకు వెళ్తున్నారన్నారు. ఆయన నాయకత్వం పార్టీ కేడర్ లో ఒక భద్రత, భరోసాతో పాటు... చెరిగిపోని నమ్మకాన్ని, ప్రోత్సాహాన్ని అందించిందన్నారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, తుపాకుల అప్పారావు, షేక్ జమాల్ భాషా, టీడీపీ ముఖ్య నాయకులు తదితరులున్నారు.

## చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రామాపురం బీచ్‌లో ఆత్మీయ సమ్మేళనం

ఘనంగా జాతీయ పత్రిక దినోత్సవ వేడుకలు..

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 17:** చిలకలూరిపేట : జాతీయ పత్రిక దినోత్సవం,మరియు కార్తీక వన సమారాధననీ పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ అనుబంధ సంస్థ అయిన ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట యూనియన్ కుటుంబ సభ్యులు,ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులతో కలసి చీరాల రామాపురం బీచ్‌లో ప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడియా సోదరుల ఆత్మీయ సమ్మేళనం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట అధ్యక్షులు అడపా అశోక్ కుమార్ ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించారు. నిత్యం వార్తల వేటలో, ప్రజల సమస్యల పరిష్కారంలో నిమగ్నమై ఉండే జర్నలిస్టులు, ఈ ఆత్మీయ సమ్మేళనం సద్వినియోగం చేసుకుంటూ కుటుంబ సభ్యుల మాదిరిగా ఉల్లాసంగా గడపడానికి ఈ సమ్మేళనం వేదికగా నిలిచింది.ఈ సందర్భంగా, కార్యక్రమానికి హాజరైన పాత్రికేయులంతా మొదటగా ఉల్లాసంగా సముద్ర స్నానం చేశారు. సముద్రపు ఒడ్డున ఆహ్లాదకరమైన వాతావరణంలో సేద తీరుతూ, కొద్దిసేపు తమ వృత్తిపరమైన, వ్యక్తిగత అనుభవాలను పంచుకుంటూ కాలక్షేపం కబుర్లు చెప్పుకున్నారు. అనంతరం, అందరూ కలిసి ఒకే చోట కూర్చుని రుచికరమైన భోజనాలు చేశారు. పత్రికా రంగంలో ఎదురవుతున్న సవాళ్లు, క్షేత్ర స్థాయిలో అనుభవాలు, అలాగే జర్నలిస్టుల సంక్షేమం వంటి అంశాలపై ఈ సందర్భంగా చర్చించుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఆత్మీయ సమ్మేళనం పత్రికా సోదరుల మధ్య మరింత బంధాన్ని, సహకారాన్ని పెంచేందుకు దోహదపడిందనీ చెప్పవచ్చు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సెక్రటరీ షేక్ ధరియావలి, ఏపీయూడబ్ల్యూజే మాజీ కౌన్సిల్ మెంబర్ షేక్ మస్తాన్ వలి,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ వార్త ప్రసాద్, ఆలపాటి ఆంజనేయాలు, తోట మల్లిఖార్జున రావు, సత్యం , సయ్యద్ సిద్ధిక్, గూడూరి సుబ్బు,దీవి దాసు , మేదూరి ఆంజనేయాలు,వై శ్రీధర్ , సి సి. సుభాని, కోచర్ల చందు, రావిపాటి రాజా, కే.రమేష్, నరసింహాల శ్రీకాంత్ , కొనికి సాంబశివరావు, మనోహర్ , సుందర్ బాబు, ప్రసాదు, యాసం రవి, తదితరులు పాల్గొన్నారు





## వినూత్న సంస్కరణలు, పారదర్శకత, ప్రమాణాల పెంపుతో రాష్ట్ర విద్యారంగంలో లోకేశ్ విప్లవాత్మక మార్పులు చేపట్టారు: ప్రత్తిపాటి

- నాణ్యమైన విద్యాబోధనంటే పాఠశాల భవనాలకు రంగులద్దడమేనని భావించిన అజ్ఞానులు గత పాలకులు : ప్రత్తిపాటి
- చిలకలూరిపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు రూ.2.10 కోట్లు నిధులు అందించిన మంత్రి లోకేశ్ కు, కేంద్రప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు : మాజీమంత్రి ప్రత్తిపాటి.



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 17:** చిలకలూరిపేట: వినూత్న సంస్కరణల అమలు, పారదర్శక విధానాలు, విద్యాప్రమాణాల పెంపుతో రాష్ట్ర విద్యారంగంలో విద్యాశాఖ మంత్రి నారాలోకేశ్ విప్లవాత్మక మార్పులు చేపట్టారని, మెగా డీఎస్సీ నిర్వహణ, పాఠ్యాంశాల మార్పు, సాంకేతికతతో కూడిన బోధన వంటి నిర్ణయాలు ఆయన పనితీరుని ప్రజలు మెచ్చేలా చేశాయని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.
స్మార్ట్ క్లాస్‌రూములు, ల్యాబ్స్, లైబ్రరీలు, క్రీడా సదుపాయాలతో పాటు విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పన విషయంలో లోకేశ్ రాజీలేకుండా వ్యవహరిస్తున్నారన్నారు.

**గత పాలకుల అజ్ఞానం విద్యార్థుల జీవితాల్లో చీకట్లు నింపింది**

నాడు-నేడు పేరుతో గత పాలకులు రాష్ట్ర విద్యారంగాన్ని పూర్తిగా పతనావస్థకు చేర్చారని, విద్యా ప్రమాణాలు దిగజార్చి, భావితరాల భవిష్యత్ ను చిన్నాభిన్నం చేశారని ప్రత్తిపాటి తెలిపారు. పాఠశాల భవనాలకు రంగులద్దడమే నాణ్యమైన విద్యాబోధనగా భావించిన గతపాలకుల అజ్ఞానం రాష్ట్ర విద్యార్థుల జీవితాల్లో చిమ్మచీకట్లు నింపిందన్నారు.

**మౌలిక వసతుల కల్పనకు రూ. 2.10 కోట్ల నిధుల కేటాయింపు**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు అవసరమైన నిధుల కేటాయింపులో లోకేశ్ వేగంగా స్పందిస్తున్నారని, దానిలోభాగంగానే చిలకలూరిపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలతో పాటు, పట్టణంలోని గాంధీపేటలోని పాఠశాల అభివృద్ధికి, కేంద్ర ప్రభుత్వ సహకారంతో బిగ్స్ ( బేసిక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ ఇన్ గవర్నమెంట్ స్కూల్స్) విధానం ద్వారా 2025-26 విద్యా సంవత్సరానికి గాను, రూ.2.10 కోట్ల నిధులు మంజూరు చేయించారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. పాఠశాలలల్లో కల్పించాల్సిన వసతుల గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లినప్పుడే వీలైనంత త్వరగా నిధులు అందేలా చూస్తానని, విద్యార్థులకు ఇబ్బంది లేకుండా పనులన్నీ సకాలంలో పూర్తిచేయాలని చెప్పారని ప్రత్తిపాటి తెలిపారు. నియోజకవర్గ విద్యార్థుల భవిష్యత్ కు ఇబ్బంది లేకుండా, విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా సకాలంలో పాఠశాలల అభివృద్ధికి నిధులు కేటాయించిన మంత్రి లోకేశ్ కు, కేంద్ర ప్రభుత్వానికి ప్రత్తిపాటి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పలు కార్యక్రమాలకు హాజరైన గొట్టిపాటి.

నూతన వధూవరులను ఆశీర్వదించిన గొట్టిపాటి.

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్.





**బల్లికురువ పెన్ పవర్ నవంబర్ 17.** స్థానిక బల్లికురవ మండల పరిధిలోని పలు కార్యక్రమాలకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా కొత్తపాలెం గ్రామంలో చల్లగుండ్ల వెంకట స్వామి వారి కుమారుడు వివాహం ఇటీవలే జరుగగా వారి ఇంటికి వెళ్లి నూతన వధూవరులు వీర కోటేశ్వరరావు - హరిత లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నల్లబొక్కలపాడు గ్రామం నందు గుత్తా రోశయ్య - నాగరాజ దంపతుల కుమారుడు వివాహం ఇటీవలే జరుగగా రిసెప్షన్ సందర్భంగా హాజరై నూతన వధూవరులు త్రివిక్రమ్ - నవ్య లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.నల్లబొక్కలపాడు గ్రామంలో యామల వీరకోటేశ్వరావు కుమార్తె వివాహం ఇటీవలే జరుగగా వారి ఇంటికి వెళ్లి నూతన వధువు ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నక్కబొక్కలపాడు గ్రామంలోని శ్రీ సాయి బాబా ఆలయం 28వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాలకు విరాళాలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మలినీడి గోవిందరావు, సొసైటీ అధ్యక్షులు గొట్టిపాటి లక్ష్మయ్య, కొత్తపాలెం ఎంపీటీసీ ధూళిపాళ్ళ శ్రావణి పున్నారావు, కోయ పేరయ్య,ధూళిపాళ్ళ నాగార్జున వెంకటేశ్వరరావు, గోగినేని అమర్నాథ్, నక్క బొక్కలపాడు మాజీ సర్పంచ్ ధూళిపాళ్ళ హనుమంతరావు, అంబడిపూడి గ్రామ మాజీ సర్పంచ్ మందలపు సుధాకర్, దద్దాల అంజయ్య, ఐటీడీపీ సభ్యులు గోగినేని సతీష్ బాబు, మండల తెలుగు యువత నాయకులు గంగవరపు కాశీరావు, అభిమానులు కార్యకర్తలు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

